

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శుక్రవారం | 24 నవంబర్ 2023 | www.navatelangana.com

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా
- జిల్లా అధికారులకు ఆదేశాలు



8లో...

అభివృద్ధి చూసి ఓటేయండి

- తుది శ్వాస వరకు ప్రజాసేవకే నా జీవితం అంకితం
- బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్వరరావు
- వనమా గెలుపును ఎవరూ ఆపలేరు



12లో...

పొంగులేటి....! ఆరు గ్యారెంటీలు సరే...

ఏడవ గ్యారెంటీ ఇస్తావా?

- సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ఎర్రజెండా సీపీఐ(ఎం) పుణ్యమే
- చట్టసభలలో కమ్యూనిస్టులు ఉంటేనే పేదల బతుకుకు భద్రతా భరోసా
- సీపీఐ(ఎం) పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం
- కార్పొరేట్ వ్యక్తులకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి : బి.వెంకట్

నవతెలంగాణ-నేలకొండపల్లి

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను ఊరూరా తిరిగి ప్రచారం చేస్తున్న పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరు గ్యారెంటీలు సరే... వాటిని రోజు పేపర్లలో చూస్తున్నాం.. టీవీల్లో వింటున్నాం.. కానీ ఏడవ గ్యారెంటీగా పొరపాటున నువ్వు ఎన్నికల్లో గెలిస్తే పార్టీ ఫిరాయించనని మాట ఇస్తావా? అని గ్రామాల్లో ప్రజలు ప్రశ్నించాలని సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం మండలంలోని భైరవునిపల్లి, అజయ్ తండా, తిరుమలాపురంతండా, కొత్త కొత్తూరు, నేలకొండపల్లి పట్టణంలో తమ్మినేని వీరభద్రం తన ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులు, కూలీలు, కార్మికులు, ప్రత్యేకించి మహిళలు పెద్ద ఎత్తున హాజరై హారతులు పట్టి పూలమాలలు వేసి బొట్టు పెట్టి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ పాలేరులో 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోట్లు కుమ్మరించి ఓట్లు దండుకొని పదవి దక్కించుకోవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ కాంట్రాక్టర్లు ఆశపడుతున్నారన్నారు. పొరపాటున ఎవరు గెలిచినా రాష్ట్రంలో అధికార పీఠం ఎక్కే పార్టీ వైపే ఈ నాయకులు తమ స్వార్థం కోసం, కాంట్రాక్టుల కోసం, డబ్బు సంపాదన కోసం పార్టీ ఫిరాయించడం ఖాయమని ఈ విషయాలను ప్రజలు, ఓటర్లు గమనించాలన్నారు. తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అడ్డం పెట్టుకొని బంగారు తెలంగాణ అంటూ రెండుసార్లు అధికార పీఠ మెక్కిన టీఆర్ఎస్ ఇచ్చిన హామీలను





మిగతా 11లో...



వద్దిరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరిక

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో కాంగ్రెస్, జలగం మద్దతుదారులు బీఆర్ఎస్ లో చేరారు. కాంగ్రెస్ కొత్తగూడెం ఏ-బ్లాక్ అధ్యక్షుడు రాయల శాంతయ్య, జలగం మద్దతుదారు కోళ్ల మోహన్‌లు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రముఖులు ఎడవల్లి కృష్ణ, కోళ్ల రాంబాబుల నాయకత్వంలో మోహన్,ఆయన అనుచరులకు ఎంపీ రవిచంద్ర గులాబీ కండువాలు కప్పారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన వారిలో మల్లికార్జున్, రాజేష్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,రాజు, రమేష్, లక్ష్మణ్,ఫక్రుద్దీన్, నరేష్, రమేష్, గణేష్,జక్కల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. రేగళ్లలో జరిగిన కార్యక్రమంలో కోళ్ల మోహన్ తో పాటు ఆయన అనుచరులు నరేష్, సందీప్, మల్లేష్, పర్సయ్య, పూర్ణ, సుధీర్ కుమార్, బైర శ్రీను తదితరులకు ఎంపీ రవిచంద్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పోడు సాగుదారుల, ప్రజా సమస్యలపై

పోరాడిన యర్రా శ్రీకాంత్‌ను గెలిపించండి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపు
- పోరాట వారసత్వం కల్గిన నాకు ఓటేయండి
- పార్టీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్
- రఘునాథపాలెంలో రోడ్ షో
- పూలమాలలతో ఘన స్వాగతం,
- రోడ్ షోకి విశేష స్పందన

నేడు ఖమ్మంలో సీపీఐ(ఎం) ఆలిండియా నేత త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్ రోడ్ షో





నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మండలంలో పోడు సాగుదారుల, ప్రజా సమస్యలపై పోరాడిన యర్రా శ్రీకాంత్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పోరాట వారసత్వం కల్గిన నాకు ఓటేయండని పార్టీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలను అభ్యర్థించారు. సీపీఐ(ఎం) నియోజకవర్గ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ గెలుపును కాంక్షిస్తూ స్థానిక మండలంలోనీ గనేశ్వరం, చింతగుర్తి, జింక్కలతండా, పుటన్ తండా పరికల బొడ్డు తండ గ్రామాలలో సీపీఐ(ఎం) అభ్యర్థి యార్ర. శ్రీకాంత్ రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. పూలమాలలతో సీపీఎం నేతలు ఘన స్వాగతం పలికారు. రోడ్ షో కి విశేష స్పందన రాగా స్వచ్ఛందంగా ప్రజలు కదిలివచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలలో ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతాలలో పోడు భూముల సమస్యపై, భూ ఆక్రమణలపై, ఇళ్లు ఇళ్ళ స్థలాలపై నిరంతరం పోరాడిన యర్రా శ్రీకాంత్‌ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. యర్రా. శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా సమస్యలపై పోరాటాలకు నేను నాయకత్వం వహించానని, పోరాట వారసత్వం కల్గిన నాకు సుత్తికొడవలి నక్షత్రం ఓటేసి గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా నాయకులు నందిపాటి మనోహర్, ఎంఏ జబ్బార్, బండారు.రమేష్, చింతల.రమేష్, తుడుం.ప్రవీణ్, యలంపల్లి.సందీప్, జక్కంపూడి కృష్ణ, మండల నాయకులు కుమార్, షేక్.ఇమామ్, షరీఫ్, అబ్దుల్, నాగయ్య, రహీమ్, నాగేశ్వరరావు, హరి, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో సీపీఎం ఆలిండియా నేత త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్ రోడ్ షో

ఖమ్మంలో నీతివంతమైన పాలన అందించిన సీపీఐ(ఎం)ని గెలిపించాలని అభ్యర్థి యర్రా. శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఖమ్మం అసెంబ్లీ

మిగతా 11లో...

c m y k

సత్తుపల్లిలో సండ్ర గెలిస్తేనే అభివృద్ధిలో ముందుకెళ్తాం

- లేకుంటే అభివృద్ధికి ఫుల్‌స్టాప్ పడుద్ది
- బీఆర్ఎస్ నాయకురాళ్లు మహాలక్ష్మి, రత్నకుమారి, విజయనిర్మల

నవతెలంగాణ-సత్తుపల్లి

ఒక మంచి వ్యక్తిని గెలిపించుకోవడం ద్వారా సమాజానికి మంచి జరుగుతుందని, సత్తుపల్లిలో సండ్ర గెలిస్తేనే అభివృద్ధిలో ముందు కెళ్తామని బీఆర్ఎస్ నాయకురాళ్లు సండ్ర మహాలక్ష్మి, కొండూరు రత్నకుమారి, అమరవరపు విజయనిర్మల అన్నారు. సుగ్గల మల్లేశం గుప్త రోడ్డులోని కౌన్సిలర్ అద్దంకి అనిల్‌కుమార్ గృహంలో గురువారం వారు విలేకర్లతో మాట్లాడారు. 15 యేండ్లుగా సండ్రను ప్రజలు ఆదరించుకుంటూ వస్తున్నారన్నారు. మంచి వ్యక్తిత్వం సండ్రకు ఉందన్నారు. మీలో ఒకడిగా మసలుకునే గుణముందన్నారు. ఎవరు పిలిచినా వాళ్లింటికి వెళ్లి పలకరించే కలుపుగోలు తనం ఉందన్నారు. ప్రజలతో మమేకమయ్యే సహజత్వం ఆయనదన్నారు. అలాంటి మంచి మనిషిని గెలిపించుకోవడం ద్వారా సమాజం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. అదే వేరే పార్టీకి అవకాశం ఇవ్వడం ద్వారా షాడో ఎమ్మెల్యేలు



పుట్టుకొస్తారన్నారు. గల్లీకో ఎమ్మెల్యే తయారవుతారన్నారు. 15 యేండ్లుగా లేని కల్చర్ రాజ్యమేలుతుందన్నారు. ఈ విధమైన కల్చర్ రాకుండా ప్రజలు అప్రమత్తతతో ఉండాలన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం కేసీఆర్ ఎంత కష్టపడ్డారో అందరికి తెలుసన్నారు. 1400మంది ఆత్మ బలిదానాల ద్వారా సాధించుకున్న తెలంగాణ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్తే ప్రమాదముందన్నారు. ఈ క్రమంలో మునుపటి రోజులు పునరావృతమవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ అనేది శూన్యమన్నారు. నాయకులంతా సీఎం యాస్పిరెంట్లేనన్నారు. ఎవరు సీఎం అయినా ఆర్నెళ్లకొకరు మారతారన్నారు. ఈ నేపథ్యంలో దోచుకోవడానికి ప్రాధాన్యం ఇస్తారే గాని ప్రజల గురించి పట్టించుకొనే అవకాశం కాంగ్రెస్ సీఎంలకు ఉండదన్నారు. ఇన్ని రకాల ఇబ్బందులను తెలంగాణ సమాజం కోరితెచ్చుకోవడం అవసరమా అని వారన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని, ప్రజా సేవకుడిలా, సామాన్య కార్యకర్తలా ఉన్న సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను నాలుగోసారి గెలిపించాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి సండ్రను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి అసెంబ్లీ పంపించాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అద్దంకి అనిల్‌కుమార్, వీరపనేని రాధికాబాబీ, మేకల భవాని, దాడి అనూష, వీరపనేని బాబీ, వల్లభనేని పవన్, నాగేశ్వరరావు, చంటి, సాంబ, చింతల సత్యనారాయణ, మేకల నరసింహారావు పాల్గొన్నారు.

నేడు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముదిగొండ రాక

నవతెలంగాణ-ముదిగొండ

మధిర నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ముదిగొండలో శుక్రవారం సాయంత్రం నిర్వహించే ఎన్నికల బహిరంగ సభకు సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మాణిక్ సర్కార్ తోపాటు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, నాయకులు పోతినేని సుదర్శన్, మండడపు సాయిబాబు, పొన్నం వెంకటేశ్వరరావు, మధిర ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ హాజరయ్యే ఈసభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, మహిళలు, ప్రజలు, కార్మికులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

హైదరాబాదులో ఉండే భట్టి కావాలా? ప్రజల మధ్య ఉండే నేను కావాలా?

- బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి కమల్ రాజు

నవతెలంగాణ-బోనకల్



మూడుసార్లు మధిర నుంచి గెలిచిన మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదులో ఉంటున్నాడని, నిత్యం ప్రజల మధ్య ఉంటున్న తాను కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఓటర్లను కోరారు. మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో గురువారం వర్షాన్ని సైతం లెక్క చేయకుండా లింగాల కమల్ రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమల్ రాజుకు మద్దతుగా బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. అదే మల్లు భట్టి విక్రమార్క గెలిస్తే ఈ పథకాలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుందన్నారు. ఈ ఎన్నికలలో తనను గెలిపించడం ద్వారా మధిర నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. 15 సంవత్సరాల నుంచి మధిర అభివృద్ధి గురించి పట్టించుకోని మల్లు భట్టి విక్రమార్క అనేక వాగ్దానాలు చేస్తున్నాడని, ఏ ఒక్కటి వాగ్దానం అమలు చేయలేడు అన్నారు. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావటం తాను మధిర నుంచి గెలవడం ఖాయమన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సొసైటీ అధ్యక్షులు ఏనుగు నాగేశ్వరరావు, ఆ పార్టీ నాయకులు పెనుగొండ ఏడుకొండలు, గంగదేవుల రామకృష్ణ, మోదుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. భారీ వర్షం కారణంగా చిరునోముల చొప్పకట్లపాలెం, ముష్టికుంట గ్రామాల్లో జరగవలసిన కమల్ రాజు ఎన్నికల ప్రచారం వాయిదా పడింది.

రేపు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్ రావినూతల రాక

నవతెలంగాణ-బోనకల్



సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 25వ తేదీన బోనకల్లు మండల పరిధిలోని రావినూతల గ్రామంలో జరిగే బహిరంగ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ హాజరవుతారని ఆ పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద ప్రజలు, కార్మికులు, కష్టజీవులు, రైతాంగం, మధ్య తరగతి ప్రజల హక్కుల, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా ముద్దుబిడ్డ పాలడుగు భాస్కర్ సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. ఆయన విజయాన్ని కాంక్షిస్తూ రావినూతల గ్రామంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బృందాకరత్‌తో పాటు అభ్యర్థి పాలడుగు భాస్కర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, సిఐటియు జాతీయ కోశాధికారి మండడపు సాయిబాబు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ బహిరంగ సభకు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సండ్రాకు మద్దతు తెలిపిన ప్రయివేట్ బస్సు డ్రైవర్లు

నవతెలంగాణ-కల్లూరు



బీఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యకు మండలంలోని ప్రయివేట్ బస్సుల డ్రైవర్లు గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాలెపురామారావు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, కొర్లగూడెం సొసైటీ చైర్మన్‌కి సర వెంకటేశ్వర్‌రెడ్డి, పిడకంటి రామకృష్ణ, కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. సండ్రాకి ఓటు వేసి గెలిపిస్తామని నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణ, నరసింహారావు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

పాలడుగు విజయంతోనే అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం

నవతెలంగాణ-బోనకల్



మధిర నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయంతోనే జరుగుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, బోనకల్ గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు అన్నారు. పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ బోనకల్ గ్రామంలో బుధవారం నాలుగో రోజు ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీల, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతున్న పాలడుగు భాస్కర్ ఎన్నికల గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధి తిరిగి ప్రారంభం కావాలంటే కార్మికులు, కష్టజీవులు, ప్రజా నాయకుడు పాలడుగు భాస్కర్ గెలుపుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా జాలు, వార్డు నెంబర్ ఉప్పర శ్రీను, బోనకల్ సహకార సంఘం డైరెక్టర్ బిల్లా విశ్వనాథం, పార్టీ నాయకులు నారపోగు జాన్ సైమన్, గద్దె రామారావు, గుగులోతు శ్రీను, పార్టీ అభిమానులు గడ్డి కొప్పుల పుల్లయ్య ఉప్పర గోపి తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండలో అకాల వర్షం

ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-ముదిగొండ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనతో మండలంలో గురువారం అకాల వర్షం కురిసింది. దీంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ముదిగొండ, పమ్మి, చిరుమర్రి, అమ్మపేట, వనంవారికిష్టాపురం, కమలాపురం తదితర గ్రామాల్లో అకాలముగా వర్షం పడటంతో ఆరుగాలం శ్రమించి రైతులు సాగు చేసి నోటికాడికి వచ్చిన పంటలు వరి, పత్తి, మిర్చి పంటలకు నష్టం వాటిల్లనుంది. పత్తి తడిసి నల్లబడనుంది, వరిచేలు ముందస్తుగా వేసిన పంటలు నూర్పిడి చేసి ధాన్యం ఆరబోశారు. కాస్త లేటుగా వేసిన వరి సాగు కోత దశలో ఉన్నాయి. ఈదరగాలులకు వరి పొలాలు నేలవాలే పరిస్థితి ఉంది. నోటికాడికి వచ్చిన పంట వర్షార్పణం కానుంది. ఈఏడాది వానాకాలం పంటల ప్రారంభ దశలో సరైన వర్షాలు లేక రైతులకు పంటలు కలిసి రాలేదు. అరా, కొరగా సాగు చేసిన పంటలు అకాల వర్షానికి ఆగమాగం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రకృతికన్నెరకు రైతులు లబోదిబోమంటున్నారు.



సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి పాలడుగు భాస్కర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-మధిర

మధిర మున్సిపాలిటీ 17, 18 లడక బజార్‌లో గురువారం సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ గెలుపును కాంక్షిస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, నాయకులు పలికంటి విల్సన్, శాఖ కార్యదర్శి ఎస్కె. ఫాతిమా బేగం, నాయకులు శివయ్య, టి .రామ తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.



పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చింతకాని

సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ నాగులవంచ గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం చేస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి పాలడుగు భాస్కర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆలస్యం రవి, తోటకూరి వెంకట నరసయ్య, నాయకులు మునుకుంట్ల సుబ్బారావు, దిరిశాల గోపాలరావు, కంభం శ్రీనివాసరావు ఎస్‌కే.మీరా సాహెబ్, తిరపయ్య, పడిశాల లింగబాబు, అంబటి ఖాదర్, తుమ్మలపల్లి వెంకట్రావు, బైరు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రాగమయి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పెనుబల్లి

పెనుబల్లి మండలం-టేకులపల్లి మట్టా దయానంద్ సతీమణి సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థిని డాక్టర్ మట్టా రాగమయి గురువారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలందరు ఆశీర్వదించ కాంగ్రెస్ పార్టీని సత్తుపల్లి నియోజకవర్గంలో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందే..

ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మంత్రివర్యులు కవాసి లక్మా

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందనిఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మంత్రివర్యులు కవాసి లక్మా అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మంత్రివర్యులు కవాసి లక్మా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ సంఘాల చాలా ప్రాముఖ్యమైనదని, ఉద్యమాన్ని ఒక దిశ నిర్దేశంగా ముందుకు నడిపింది ఉద్యోగులేనని అన్నారు. పెద్ద చదువులు చదువుకొని నిరుద్యోగులుగా మిగిలిపోయి కూలీనాలీ చేసుకున్న తెలంగాణ యువతరానికి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పుణ్యక్షేత్రమైన భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వం, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను ఎలా ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. రామయ్యను విస్మరించిన ఈ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వంకు రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, తుమ్మల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్ పాల్గొన్నారు.



అభివృద్ధి కోసమే మా పోరాటం

ఉప్పాక సర్పంచ్ సుజాత

నవతెలంగాణ-పినపాక

కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుంచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఉప్పాక సర్పంచ్ పూనెం సుజాత అన్నారు. ఈ నెల 30న నిర్వహించే సార్వత్రిక ఎన్నికలో భాగంగా గురువారం పినపాక మండలం ఉప్పాక గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావును గెలిపించాలని కోరారు. అలాగే ఎన్నిక విధానంపై వివరించారు. అనంతరం ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామారావు, ఎన్నికల ప్రచార నాయకులు సతీష్ ,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
E.P. NO. 192 OF 2023

Between :
M. Anjali ...Petitioner / D.Hr
AND
S. Srinivas died through L.Rs .....Respondent/J.Drs

NOTICE

To,
JDR No.2 : Seelam Kavitha, W/o. Late Srinvas, Age : 40 yrs, Occ : Household.
JDR No.3 : Seelam Madhurima, D/o. Late Srinivas, age : 13 yrs, Occ : Student (Being minor rep. by her mother S. Kavitha)

Both are R/o. Aswapuram Village and mandal, Bhadradri Kothagudem District.

That the above named DHR / Plaintiff filed the E.P. for attachment of death benefirs of Deseased / J.Dr. / Seelam Srinivas for realization of decreetal amount against both of you. That the above case is posted to **06-12-2023** for your appearance.

Hence, both of you are informed to appear before the above said court **at 10.30 A.M. on 06-12-2023** either in person or through your counsel, failing which matter will be decided in your absence.

// BY order of the Court//
ARIKALA RAVI KUMAR
CH. VIJAY KUMAR
Kothagudem Advocates,
Dt: 23.11.2023 Kothagudem

మింగిన తాళం కప్పను తీసిన జంగాల సునీల్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

నగరంలోని ఖిల్లా బజార్, రాతి దర్వాజకు చెందిన మహమ్మద్ ముహాయిజ్(5) ఓ స్కూల్ నుందు నర్సరీ చదువున్నాడు. బుధవారం రాత్రి ఇంట్లోని తాళం కప్పను మింగాడు. గమనించిన తల్లిదండ్రులు దగ్గరంలోని హాస్పిటల్‌కు వెళ్లి చూపించగా తాళం కప్ప చాలా పెద్దగా ఉన్నది, ఆపరేషన్ చేసి బయటకు తీయాలని చెప్పారు. గురువారం ఉదయం వారు ఖమ్మం నగరంలోని సాయిరాం గ్యాస్ట్రో అండ్ లవర్ హాస్పిటల్ కు తీసుకురాగా డాక్టర్ జంగాల సునీల్‌కుమార్ పరీక్షించారు. ఎటువంటి ఆపరేషన్ లేకుండా అడ్వాన్స్‌డ్ పిడియాట్రిక్ ఎండోస్కోప్ విధానం ద్వారా గొంతులో తట్టుకున్నా తాళం కప్పను రిస్క్ అవ్వకుండా బెలూన్ ద్వారా బయటకు తీశారు. మహానగరాలకు ధీటుగా ఖమ్మం నందు అత్యాధునిక పరికరాలతో అతి తక్కువ ఖర్చుతో ఎలాంటి ఆపరేషన్ లేకుండా, వైద్య సేవలందిస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు.









నిరంతరం ప్రజల్లో ఉండే వారినే గెలిపించండి

సీపీఐ(ఎం) నాయకులు పుల్లయ్య

నవతెలంగాణ - అశ్వారావుపేట

సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థి అర్జున్ రావు పిట్టల విజయం కాంక్షిస్తూ గురువారం మండల పరిధిలోని నారంవారిగూడెం పంచాయితీ మొద్దులు గూడెం లో మండల కమిటీ సభ్యుడు నారం అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. అయిదేళ్ళు కు ఒక సారి ఓట్లు కోసం వచ్చే బూర్జువా,పెట్టబడి దారులు బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే వాళ్ళు పార్టీలు మారడం ఖాయం అని అన్నారు. అనంతరం అస్వస్థతకు గురైన స్థానిక సీనియర్ నాయకులు నారం పెద వెంకటేశ్వరరావు ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి అర్జున్ రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, మండల కమిటీ సభ్యులు మడిపల్లి వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక, నియంతృత్వ విధానాలు అనుసరిస్తున్న పార్టీలను ఓడించాలి

ప్రజాపంథా నాయకులు మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-పినపాక

ప్రజా వ్యతిరేక, నియంతృత్వ విధానాలు అనుసరిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పినపాక మండలంలో పినపాక, సీతంపేట జానంపేట గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామిక హక్కుల కోసం నిలబడాలని, ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించాలని కోరారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును తమకు మేలు చేసే నాయకులకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు సత్తుపల్లి
ఐఏ నెం: 1/2021 ఐఎస్ ఓ.ఎస్.నెం: 344/2015

బిట్వీన్:
సిద్ధి సత్యావతి(లేటు) మరియు 8మంది .....వాదులు
మరియు
యలవర్తిపాటి వీరభద్రాచారి మరియు 12మంది .....ప్రతివాదులు

నోటీసు

పై కేసులో 6వ ప్రతివాది అయిన ఆకారం రూప, భర్త సతీశ్,వయసు 34 సం।।, వృత్తి: గృహిణి, కేరాఫ్: యలవర్తిపాటి శకుంతల, అర్‌ఓ: నేతాజీ స్కూలు దగ్గర, బ్రాహ్మణ బజారు, ఖమ్మం పట్టణం, ఖమ్మం పోస్టు గారి హాజరు నిమిత్తం ది. 04-12-2023 వ తేదీన వాయిదా కలదు. ఆ రోజు ఉదయం 10-30 ని।।లకు పై కోర్టు నందు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు కాగలరు.లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టువారి అనుమతితో//
కేఎస్‌వీ ప్రసాదరెడ్డి
తేదీ:23-11-23, న్యాయవాది,
సత్తుపల్లి, సత్తుపల్లి
సెల్: 9346369030

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, కొత్తగూడెం
ఒ.యస్. నెం. 454/2023

బిట్వీన్ :
కొల్లూరి పావని @ వాణి ....వాది
మరియు
1) To whom so ever concern మరియు ఇంకొకరు ......ప్రతివాదులు

To
To whom so ever concern ......ప్రతివాది నెం. 1

దావా సమన్

వాది అయిన కొల్లూరి పావని @ వాణి పైన ఉదహరించిన మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి, కొత్తగూడెంలో దావా ఆమె పేరు విషయంలో కేసు వేసినారు. సదరు దావా విషయంలో ప్రజలకు అభ్యంతరములు ఉన్న యెడల మీ యొక్క హాజరు గురించి **ఉ.గం. 10.30 ని।।లకు ది. 03-01-2024న కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినారు.** మీరు ప్రత్యక్షముగా గానీ మీ న్యాయవాది గారి ద్వారా గాని పైన ఉదహరించిన న్యాయస్థానంలో హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్పు జరుగును.

(కోర్టు వారి అనుమతితో)
అత్తలూరి మనోరమ
కొత్తగూడెం న్యాయవాది, కొత్తగూడెం.
ది.23.11.23 సెల్ : 9177927769

మహరాజ శ్రీ గౌరవ ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు
ఓ.యస్.నెం 1244/2023

బిట్వీన్:
1. కణతాల శ్రీనివాసరావు
2. అక్కీపల్లి @ కణతాల ఆదిలక్ష్మి ....వాదులు

మరియు
1. తహశీల్దార్, ఖమ్మం అర్బన్
2. ఇట్టి విషయం ఎవరికి సంబంధించినదైతే అట్టి వారికి .....ప్రతివాదులు

టు
ప్రతివాది నెం. 2
ఇట్టి విషయం ఎవరికి సంబంధించినదైతే అట్టి వారికి

నోటీసు

పైన తెలిపిన వాదులు డిక్లరేషన్ దావాను గౌరవ ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు ఓ.యస్.నెం 1244/2023 దావా ధాఖలు చేసియున్నారు. అట్టి దావాలో ఎవరికైన అభ్యంతర, ఆక్షేపణలు ఉన్న ఎడల ది 4-12-2023 న వాయిదా ఉన్నది. కావున ఆ రోజు ఉ।। గం।। 10-30 ని।।లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలను తెలియజేయగలరు. లేనిచో సదరు కేసును మీకు పరోక్షంగా తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో//
ఎం.అశోక్ కుమార్
తెల్లాకుల రమేష్ బాబు
ఖమ్మం న్యాయవాదులు, ఖమ్మం
ది.23.11.23 సెల్ : 7416760892

మహారాజశ్రీ కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
ఇ.పి. నెం. 86/2023 ఇన్
ఒ.యస్. నెం. 01/2019

బిట్వీన్ :
చీమల పద్మ ....వాది/డి. హెచ్ఆర్
మరియు
1) అడప వెంకటమణి
2) అడప వెంకట రమణ ...ప్రతివాదులు/జె.డిఆర్

టు,
జెడిఆర్2) అడప వెంకట రమణ, తండ్రి : కృష్ణ, వయస్సు : 47 సం.లు, వృత్తి : భగవాన్ స్వీట్స్, నివాసం : ఇ.నెం. 9-1-38, భగవాన్ స్వీట్స్, భజన మందిర్ ఎదురుగా, శాస్త్రీ రోడ్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిలల్లా.

వాది మీపై పైన తెలిపిన దావా దాఖలు చేసియున్నారు. దావాపై మీకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో మీరు ది. 19-12-2023వ తేదీన ఉ.గం. 10.30 ని।।లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై అభ్యంతరములు చెప్పుకోగలరు. లేని యెడల మీ పరోక్షములో తీర్మాణం చేయబడుతుందని తెలియజేయడమైనది.

//కోర్టు వారి అనుమతితో//
వాయిదా తేది : 19-12-2023
లక్కినేని సత్యనారాయణ
కొత్తగూడెం న్యాయవాది, కొత్తగూడెం.
ది.23.11.23 సెల్ : 9440144989

నవతెలంగాణ
04
ఖమ్మం
శుక్రవారం | నవంబర్ 24 2023 | www.navatelangana.com

బాలపేటలో పలు కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ మండలంలోని బాలపేట గ్రామంలో గురువారం పలు కుటుంబాలు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సండ్రా ఆహ్వానించారు. సుమారు 10 కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మంచి సురక్షితమైన ప్రజాపాలన అందిస్తుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని విశ్వసించి పార్టీలో చేరారని తెలిపారు. తన పనితనాన్ని పార్టీలో చేరిన వారికి తమ అండదండలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, సర్పంచ్ కోసం వెంకట నరసింహారావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, గజ్జల మోహన్‌రావు, శ్రీనివాసరావు, తేజ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-తల్లాడ

చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు గురువారం తల్లాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రతులను అందజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాయల రాము తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ఓ వజ్రాయుధం

నవతెలంగాణ-చింతకాని

ఓటు హక్కు ఓ వజ్రాయుధమని నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపల్ చావా అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఓటు హక్కు వినియోగం గురించి విద్యార్థులకు పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీ జరిగే ఎన్నికల్లో తల్లిదండ్రులందరూ ఓటు హక్కు వినియోగించుకోనేలా విద్యార్థులు వారికి అవగాహన కలిగించాలన్నారు. ప్రజాస్వామ్యం బలోపేతానికి ఓటు హక్కు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన విద్యార్థి భరోసా లెటర్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తలారి జయశ్రీ, ఉపాధ్యాయులు అమరబోయిన సురేష్, బోళ్ల రేణుక, పార్వతి, త్రివేణి, శ్రీనివాస్, జ్యోతి, రాధా తదితరులు పాల్గొన్నారు.

మిస్ట్ విద్యార్థులకు 'వాల్యూయాడెడ్' సర్టిఫికెట్లు

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లిలోని కొత్తూరు మదర్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో వివిధ విభాగాల్లో బీటెక్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సిస్కో సంస్థ నిర్వహించిన వాల్యూయాడెడ్ కోర్సుల్లో భాగమైన జావా స్క్రిప్టింగ్ ఎసెన్షియల్‌లో శిక్షణ పొంది వాల్యూయాడెడ్ సర్టిఫికేట్లను అందుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరికృష్ణ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే తరగతి గది భోదనతో పాటు ఆధునిక సాంకేతికతో కూడిన సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. స్కిల్స్‌లో నైపుణ్యం పొందడం ద్వారా మంచిమంచి ఉద్యోగాలు పొందవచ్చన్నారు. కళాశాలలో వివిధ విభాగాల నుంచి 51 మంది విద్యార్థులు సిస్కో సంస్థ నుంచి పైన తెలిపిన ధ్రువపత్రాలను పొందటం జరిగిందని హరికృష్ణ తెలిపారు. వాల్యూయాడెడ్ సర్టిఫికేట్స్ అందుకున్న విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఛైర్మెన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజినీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ మేడా వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు అసిస్టెంట్ ప్రొఫెసర్లు విద్యార్థులను అభినందించారు.

సర్వజ్ఞ పాఠశాలలో దంత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని విడిఓస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో గురువారం మమత దంత కళాశాల, దంత వైద్య బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి. నాగేంద్రకుమార్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి శరీరంలో దంతాలు కూడా ముఖ్యభాగమనే అంశంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు, దంత సమస్యలు వాటి నివారణపై వైద్యులు సలహాలు, సూచనలు తెలియజేసేందుకు ప్రతి ఏటా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైద్యకళాశాల ఆచార్యులు అనిత, ప్రతాప్, కీర్తి, వైద్యవిద్యార్థులు. సిబ్బంది ఆరోగ్యానికి దంతాల ప్రాముఖ్యత, స్కూల్ స్థాయిలో చిన్నారులలో అనేక రకాల దంత సమస్యలకు వారి ఆహారపు అలవాట్లు ఏ విధంగా కారణమవుతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, నీలిమ, స్కూల్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'హక్కుల సాధనకు సీపీఐ(ఎం) గెలవాలి'

- వ్యాపార కూడళ్లలో ప్రచారం

నవతెలంగాణ-కారేపల్లి



వ్యాపారులు, కార్మిక, కర్షక హక్కులు కాపాడబడాలంటే సీపీఐ(ఎం)ను గెలిపించితీరాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడు శోభన్, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు అన్నారు. గురువారం కారేపల్లిలోని వ్యాపార కూడళ్లలో ప్రచారంను విస్తృతంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నుంచి ఇప్పటివరకు గెలిచిన వారు తమకు వేసిన ఓట్లను అమ్ముకుంటూ, ఓటును అంగడి సరుకు చేశారన్నారు. పేదల పక్షాల నిరంతరం పోరాడేది సీపీఐ(ఎం) అని అన్నారు. మన జీవన హక్కుల కోసం, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల పై నికరంగా పోరాడేది సీపీఐ(ఎం) మాత్రమేనని సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి భూక్యా వీరభద్రంను గెలిపించుకుందామన్నారు. ఉసిరికాయలపల్లి, విశ్వనాధపల్లి, బాజుమల్లాయిగూడెం, మాణిక్యారంలో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించి సీపీఎం అభ్యర్థి గెలుపు అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ బానోత్ బన్సీలాల్ నాయకులు వజ్జా రామారావు, మెరుగు రమణ, కే.ఉమావతి, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకాంబరం, కరపటి సీతారాములు, కల్తి రామచంద్రయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, వల్లభినేని మురళి, యనమగండ్ల రవి, మాలోత్ రాంకోటి, బందేలి, తుపాకుల దర్గులు, కరకపల్లి రాయమల్లు, తులిశ్యా, వడ్డె రవి, చల్లా రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలి

- పమ్మిలో సీపీఐ(ఎం) గ్రామశాఖ సభ్యులు విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ



మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుని కాంక్షిస్తూ మండల ప్రజల పమ్మిలో సిపిఐ(ఎం) గార్ల గ్రామశాఖ సభ్యులు ఆధ్వర్యంలో గురువారం కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ప్రజలకు అండదండ ఎర్రజెండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న కార్మిక ప్రజా ఉద్యమ నాయకులు పాలడుగు భాస్కర్‌ను గెలిపిస్తే అసెంబ్లీలో ప్రజల గొంతికను వినిపిస్తాడని ప్రజలకు వారు వివరించారు. పాలడుగు భాస్కర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై అత్యధిక ఓట్లు వేసి ఎన్నికల్లో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు టిఎస్ కళ్యాణ్, కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చింత ఎల్లయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు కేలోతు బాల, ఐద్వా గార్ల మండల కార్యదర్శి మల్లెల నాగమణి, మాజి ఎంపిటిసి వంగూరి పద్మ, గార్ల పంచాయతీ వార్డు సభ్యులు బానోత్ ఝాన్సీ, పమ్మి పంచాయతీ వార్డు సభ్యులు గోపి మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూతులను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-కల్లూరు

ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ గురువారం పరిశీలించారు. మేజర్ పంచాయతీ పరిధిలో మొత్తం 14 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐదు పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలింగ్ బూతులలోకి వికలాంగులు వెళ్లడానికి రాంపులు ఉన్నాయా లేవా, బాత్రూంలో ఎలా ఉన్నాయో పరిశీలించారు. మేజర్ పంచాయతీ ఈవో కృష్ణారావును అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో మన ఊరు మనబడి నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యత త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అంతకుముందు హనుమా తండాలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ టాయిలెట్ సరిగా లేకపోతే ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమలో జిల్లా పరిషత్ సీఈవో అప్పారావు, పిఆర్‌డిఇ రాంబాబు, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, ఈవో కృష్ణారావు, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం రోడ్ షో

- పాల్గొననున్న పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్

నవతెలంగాణ-వైరాటౌన్

సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ నవంబర్ 25వ తేదీ శనివారం రోడ్ షో, మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామని సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ తెలిపారు. శనివారం ఉదయం 10-00 గంటలకు కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామం నుండి వైరా రింగ్ రోడ్డు వరకు (రోడ్ షో) మోటర్ సైకిల్ ర్యాలీ ఉంటుందని, ఈ రోడ్ షో కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందా కరత్ పాల్గొంటారని తెలిపారు. అనంతరం వైరా రింగ్ రోడ్ వద్ద బహిరంగ సభ జరుగుతుందని, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షో, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

యూసీ.మాస్ అబాకస్ పోటీలలో హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఖమ్మం



ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన యూసీ. మాస్ అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పాఠశాలల నుండి 750 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా ఖమ్మం హార్వెస్ట్ పాఠశాల నుండి 51 మంది విద్యార్థులు పాల్గొనగా, జూనియర్స్ విభాగంలో 4వ తరగతి విద్యార్థి టి. నూర్ప్ నందన్‌రెడ్డి చాంపియన్ ఆఫ్ చాంపియన్గా నిలిచి తెలంగాణ మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, ఇందుకుగాను రూ.2,700లు నగదు బహుమతిని కూడా అందుకోవడం జరిగిందని, అలాగే ఎన్. తేజ్ అనిరుద్ (5వ తరగతి) చాంపియన్ నిలిచారని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతిరెడ్డి గురువారం తెలిపారు. 16మంది విద్యార్థినీ, విద్యార్థులు రన్నరప్‌గా, 8మంది మెరిట్ సాధించగా, 25 మంది విద్యార్థులు కన్సోలేషన్ సాధించడం జరిగిందని తెలిపారు. చిన్నతనం నుండే అబాకస్లోలో మెలకువలను నేర్చుకుంటూ పోటీలలో పాల్గొనడం వల్ల ఎంతో విజ్ఞానాన్ని సాధించవచ్చు అని, భవిష్యత్తులో ఈ అబాకస్ గణిత సమస్యల సాధనలో తోడ్పడుతుందనే ఉద్దేశ్యంతో మాపాఠశాలలో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహణ పాఠశాల ప్రారంభంనుండి కొనసాగిస్తున్నామని తెలిపారు. వీరికి చక్కటి శిక్షణ ఇచ్చిన అబకస్ శిక్షకురాలు ఎండి. మల్లికని ప్రత్యేకంగా అభినందించారు.

రన్నరప్ సాధించిన విద్యార్థులు

ఆర్.తనయ్ కుమార్ (4వ తరగతి), కె.సమన్యూ (6వ తరగతి), జె.దేవాన్ (5వ తరగతి), పి.దక్షితాశ్రీ (3వ తరగతి), అనిక కుమారి (4వ తరగతి), కె.అభిరామ్ (6వ తరగతి), కె. జోషిత (7వ తరగతి), ఎం. దేవాన్షా (1వ తరతి), మెహరిష్ ఐమన్ (4వ తరగతి), ఎస్.ప్రత్విక్ (4వ తరగతి), కె.హనీష్ రెడ్డి (5వ తరగతి), ఎం, వేద నాగ సాహిత్ (8వ తరగతి), ఎం.డి. రేహాన్ ఖాన్ (2వ తరగతి), డి. లోహిత సాయిశ్రీ (3వ తరగతి) విజేతలుగా నిలిచిన హార్వెస్ట్ అబాకస్ చిన్నారులను కరస్పాండెంట్ పి.రవి మారుత్ , ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి అభినందించారు.

కారేపల్లిలో కాంగ్రెస్ ప్రదర్శన

నవతెలంగాణ-కారేపల్లి



వైరా నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం కారేపల్లి కాంగ్రెస్ శ్రేణులు ప్రదర్శన నిర్వహించి, ఇంటింట ప్రచారం చేశారు. టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ 6 గ్యారంటీలను వివరిస్తూ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను తెలిజేస్తూ ప్రచారం సాగించారు. చీమ్నాతండా, పాతకమలాపురుం, సూర్యతండా గ్రామాల్లోఇంటింట ప్రచారాన్ని సాగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ పద్మమంగ్యా, ఎంపీటీసీ భూక్యా పార్వతి, నాయకులు పొలగాని శ్రీనివాస్, తాజుద్దీన్, తొగరు శ్రీను, సయ్యద్ పాష తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌కు ఆరు రోజులు సెలవులు

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలోని వ్యవసాయ మార్కెట్‌కు ఆరు రోజులు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25, 26న శని, ఆదివారాలు వారాంతపు సెలవు, 27న సోమవారం గురునానక్ జయంతి, 28, 29, 30న శాసన సభ ఎన్నికల సందర్భంగా సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం తెలిపారు. తిరిగి వచ్చే నెల 1న శుక్రవారం నుండి మార్కెట్‌లో పంట క్రయవిక్రయాలు యధావిధిగా జరుగుతాయని తెలిపారు.

బూర్జువాపార్టీలకు బుద్ధి చెప్పండి

- ఎర్రజెండాను గెలిపించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- దుగ్గికృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కామేపల్లి

బూర్జవ పార్టీలకు బుద్ధి చెప్పండి..ఎర్రజెండాను గెలిపించండి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం సీపీఐ(ఎం) ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణ కామేపల్లి మండలంలో రోడ్ షో నిర్వహించి ఎన్నికల సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. పింజర మడుగు గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి కృష్ణకు బ్రహ్మరథం పట్టారు. ఎర్ర తోరణాలతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపు ఖాయమైనట్టు తేలింది. ఈ సందర్భంగా పింజరమడుగులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లందులో సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని గెలిపించండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా.. ప్రజా సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లి ప్రశ్నిస్తానని అన్నారు. ప్రశ్నించే గొంతుకు అవకాశం ఇవ్వండి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కష్ణ, సిపిఎం కామేపల్లి మండల కార్యదర్శి అంబటే శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు వింజం నాగభూషణం, గుండా వెంకట్ రెడ్డి, బాదావతు శ్రీను, కాటినేని కృష్ణమూర్తి కిన్నెర రామచంద్రయ్య అడపా ఉపేందర్, ఉపతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్

నేటి విద్యార్థులు మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక మమత ఆసుపత్రి రోడ్ నందుగల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్లో పాల్గొనే విద్యార్థులకు గురువారం నాసా కిట్లును అందించారు. కార్యక్రమంలో మహిళ డిగ్రీ కాలేజి భౌతిక శాస్త్ర ఆధ్యాపకుడు డా ఆర్.ప్రవీణ్‌కుమార్, శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, విద్యాసంస్థల, డిజియం, చేతన్ మాధూర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎస్ఎన్ శర్మ, రాజ్‌కుమార్ జోషి, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, ఐపిఎల్ ఇన్చార్జ్ రాజశేఖర్‌రెడ్డి, డీన్స్ కెవిఆర్, లక్ష్మణ్నారాయణ, నవీన్, రామారావు, నాసా ప్రోగ్రాం ఇంచార్డ్స్ సుధాకర్‌రెడ్డి, జగదీష్, రమేష్, శ్రావణ్, సాంబశివరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కట్ల రంగారావును అభినందించిన అనిల్ కుమార్

నవతెలంగాణ-వైరాటౌన్



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్‌గా వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావును నియమించారు. ఈ సందర్భంగా కట్ల రంగారావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం వైరా మండలం సిరిపురం గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనరుగా నియమితులైన కట్ల రంగారావును ఏఐసిసి అధికార ప్రతినిధి ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి బిఆర్ అనిల్ కుమార్ అభినందించారు.

పాలడుగు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర

దెందుకూరులో సీపీఐ(ఎం) మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు మద్దాల ప్రభాకర్, కమిటీ సభ్యులు వూట్ల శంకర్రావు, శాఖ కార్యదర్శి అల్లూరి నాగేశ్వరరావు, వుట్ల నరసింహారావు, అజయ్, నరేష్ సాయి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాణిక్ సర్కార్ సభ స్థలాన్ని పరిశీలించిన సీపీఐ(ఎం) నేతలు

నవతెలంగాణ-ముదిగొండ

మధిర నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుని కాంక్షిస్తూ ముదిగొండలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించే ఎన్నికల బహిరంగసభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్య అతిథిగా హాజరయ్యే సభ స్థలాన్ని సిపిఐ(ఎం) నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు ఇరుకు నాగేశ్వరరావు, వేల్పుల భద్రయ్య, మెట్టెల సతీష్ యంద్రాతి సీతయ్య, బలంతు వెంకట్, గుణగంటి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.18 లక్షలు సీజ్ చేసిన పోలీసులు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండల పరిధిలోని ఎం.వెంకటాయపాలెంలో ఓ ద్విచక్రవాహనంలో రూ.18 లక్షలను పోలీసులు గురువారం సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాషా అనే వ్యక్తి ద్విచక్రవాహనం (స్కూటీ)లో డబ్బులు ఉన్నాయని సీ-విజిల్ యాప్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎంవీపాలెంలో ద్విచక్రవాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా రూ.18 లక్షలు ఉన్నట్లు గుర్తించి ఆ నగదు సీజ్ చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు. ఎవరైనా డబ్బులు, మద్యం పంపిణీ చేస్తున్నారని తెలిస్తే సి- విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, లేదా పోలీసులుకు తెలపవచ్చని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

సండ్ర విజయం కోరుతూ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-సత్తుపల్లి



బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కోరుతూ గురువారం సత్తుపల్లి పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. 15 వార్డు పరిధిలోని చింతలపాటివారి వీధి, కంటి ఆసుపత్రి రోడ్డు, అయ్యగారిపేట, లలితకుమారి ఆసుపత్రి రోడ్డు తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకురాళ్లు సండ్ర మహాలక్ష్మి, కొండూరు రత్నకుమారి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. సండ్రకు ఓటెయ్యాలని, బీఆర్ఎస్ ముద్రించిన మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంచుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వీరపనేని రాధికాబాబీ, అద్దంకి అనిల్‌కుమార్, అమరవరపు విజయనిర్మల, మేకల భవాని, దాడి అనూష, రామిశెట్టి రాజేశ్వరి, ఇందిర, శోభ, కృష్ణవేణి, నాగమణి, రాణి, స్నేహ, భవిత అంజలి, వీరపనేని బాబీ, వల్లభనేని పవన్, మేకల నరసింహారావు, సాంబ, చింతల సత్యనారాయణ, మల్లూరు సూర్యనారాయణ, చంటి, శ్రీను పాల్గొన్నారు.

సండ్రకు మద్దతు ప్రకటించిన...తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరం

సత్తుపల్లి అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న సండ్ర వెంకటవీరయ్యకు తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరం సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు ఆ ఫోరం జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రామారావు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో సండ్ర ప్రయివేట్ టీచర్లకు అండగా నిలిచారన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రయివేట్ టీచర్ల వాణిని వినిపించారన్నారు. ఈ నేపథ్యంలో ఐదు మండలాల పరిధిలో ఉన్న ప్రయివేట్ టీచర్లంతా సండ్ర విజయం కోసం పాటుపడతామన్నారు. ప్రయివేట్ టీచర్లంతా కమిటీలుగా ఏర్పడి సండ్ర గెలుపుకోసం నిస్వార్థంగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో ఫోరం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు మల్లెల్లి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు యేసుబాబు, డివిజన్ మాజీ అధ్యక్షుడు గోరంట్ల వంశీకృష్ణ, నాయకులు పెద్దిరెడ్డి పురుశోత్తమరావు, బి.మురళి, ఎం.రాంబాబు, ఉస్మాన్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు రాసాల లింగయ్య మృతి

నవతెలంగాణ-నేలకొండపల్లి



మండలంలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రాసాల లింగయ్య(95) గురువారం మరణించారు. ఆయన గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. భౌతికకాయాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాసాల లింగయ్య మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. ఆయన పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. లింగయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, నాయకులు రచ్చ నరసింహారావు, ఎర్రబోయిన భారతి, రసాల కనకయ్య, రాసాల నవీన్, ఎలమద్ది వెంకటేశ్వరరావు, ఎలమద్ది లెనిన్ తదితరులు ఉన్నారు.

తమ్మినేని విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



పాలేరు సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో సిపిఎం శ్రేణులు ఆయా గ్రామాల శాఖల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి నిజాయితీపరులకే పట్టం కట్టాలని, తమ్మినేని చరిత్రను ప్రజలకు తెలుపుతూ ఈవీయంలో ఐదవ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నండ్ర ప్రసాద్, ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పి.సంగయ్య పి.మోహన్‌రావు, నందిగామ కృష్ణ, యండపల్లి వెంకట్రామయ్య, యామిని ఉపేందర్, పెండ్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు, పెంట్యాల నాగేశ్వరరావు, కోటి శ్రీనివాసరావు, వరగాని మోహన్‌రావు, దొడ్డ వెంకటప్పయ్య, సీతారాంరెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఏటుకూరి శ్రీనివాసరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, జక్కంపూడి నాగేశ్వరరావు, కొప్పుల రామయ్య, తాటి వెంకటేశ్వర్లు, అరేంపుల ఉపేందర్, దనియాకుల రామయ్య, గాయత్రీ, ఎం.పుల్లయ్య, పల్లె శ్రీనివాసరావు, చావా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రఘునాథపాలెం : పాలేరు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ కామంచికల్, ముత్యాలగూడెం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలు, నిరుద్యోగ యువత ముందుకొచ్చి తమ్మినేనిని గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ బాధ్యులు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, కామంచికల్ శాఖ కార్యదర్శి, అనంతనేని వీరయ్య, చెరుకూరి మురళి, చెరుకూరి వెంకట నరసయ్య, గండు లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యురాలు కుమ్మరి నాగమణి, వీరమ్మ, లక్ష్మి, పద్మ, పుష్ప, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సండ్రకు తోడుగా నేనున్నా..అభివృద్ధి ఆగదు

- రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి
- మండలంలో విస్తృత ప్రచారం



నవతెలంగాణ-వేంసూరు

బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యకు తోడుగా నేనున్నా. అభివృద్ధికి ఢోకాలేదని రాజ్యసభ సభ్యులు పారిశ్రామికవేత్త బండి పార్థసారథిరెడ్డి అన్నారు. గురువారం సండ్ర వెంకట వీరయ్యతో పాటు పార్థసారథిరెడ్డి కల్లూరుగూడెం, మొద్దులగూడెం, బీరపల్లి, రామన్నపాలెం, వైఎస్ బంజర్, రాయుడుపాలెం, వేంసూరు, లచ్చన్నగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ మీకు15 ఏండ్లుగాసేవ చేస్తున్న ఎమ్మెల్యేకి ఈ ఎన్నికల్లో కనీవిని ఎరగని రీతిలో మెజార్టీ ఇవ్వాలని కోరారు. గ్రామాలలో నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో ఒక ఎమ్మెల్యేగా కాకుండా మీలో ఒక్కడిగా ఉన్నాను, చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి. దళిత బంధు ఎన్నికల ముగిసిన వెంటనే ఇవ్వకుంటే రాబోయే స్థానిక సంస్థలు పార్లమెంట్ ఎన్నికలలో ఓటు అడగమని శబదం చేశారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వర్‌రావు, సురేష్, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, గొర్ల శ్రీనివాసరెడ్డి, శంకర్ రెడ్డి, మందపాటి సత్యనారాయణరెడ్డి, ఎస్‌కే.నాగుల మీర, చక్రధర్‌రెడ్డి, కరుణ ప్రసాద్, గుత్త శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, రాంబాబు, నూనె హరిబాబు ఉన్నారు.

ప్రభుత్వం మాదే... ఇల్లందు మాదే

కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య



నవతెలంగాణ-కామేపల్లి

హస్తం పేదల నేస్తం, ప్రభుత్వం మాదే ఇల్లందు మాదే అని కోరం కనకయ్య అన్నారు. గురువారం కాంగ్రెస్ అభ్యర్థి కోరంకు మండలంలో బ్రహ్మరథం పట్టారు. గెలుపు నల్లేరు మీద నడకే అని ప్రజలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అధికారంలో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి కోరం కనకయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హస్తం గుర్తుపై ఓటు వేసే అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కంకణం కట్టుకొని పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య పండితాపురం, బండిపాడు, రాయిగూడెం, కొత్త లింగాల, అప్పాపురం, చేతనగూడెం, ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముచ్చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆప్పన పిచ్చయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మేళతాళాలతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, వైఎస్ఆర్ టీపీ ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు బానోత్. సుజాత మంగీలాల్, ఏపూరి మహేందర్ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు, మాజీసర్పంచ్ ఆరెం రవి, సర్పంచ్ లాకావతు సునిత, మాజీ ఎంపిపి జర్పుల లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ జగదీష్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, బోడేపూడి విఠల్ రావు, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర నాయకురాలు సుశీల బాయి, సర్పంచ్ లాకావత్ సునిత, కొడెం సులోచన జర్పుల రవీందర్, భూక్యా లక్ష్మణ్, ఫూల్ సింగ్ గబ్రూనాయక్, గోపిరెడ్డి, ఎంపీటీసీ. సునిత లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో కందాళ గెలుపును ఎవరూ ఆపలేరు

- డబ్బుల కట్టలతో పాలేరు ప్రజల ఆత్మగౌరవాన్ని కొనలేరు
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి విజయాన్ని ఏ శక్తి ఆపలేదని ఉమ్మడి ఖమ్మం



జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు అన్నారు. మండలంలోని బాలాజీ నగర్ తండా, బీచ్ రాజుపల్లి, వెదుళ్లచెరువు, రాజారం, తిరుమలాయపాలెం, పిండిప్రోలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్‌రెడ్డికి, తాతా మధుకు గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ 70 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రం ఏమీ అభివృద్ధి చెందలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కొంతమంది డబ్బుల సంచులతో బయలుదేరారని, ఆ డబ్బులతో పాలేరు ప్రజల ఆత్మగౌరవాన్ని ఎప్పటికీ కొనలేరని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి



దీవించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సర్పంచులు కొండబాల వెంకటేశ్వర్లు, బాణాల మధు సూదన్‌రెడ్డి, బిక్షం, భారతి, పిండిప్రోలు ఎంపిటిసి పులుగుజ్జు వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్, తాతా రవీందర్, దూదిమెట్ల శ్రీను, చామకూరి వెంకట్, పొనలాది ముత్తయ్య, చామకూరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా

- నా గెలుపులో పోడు రైతులు భాగస్వామ్యం కావాలి
- వైరా నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం



నవతెలంగాణ-కొణిజర్ల

సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం రెండవ రోజు కొణిజర్ల మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉదయం 7 గంటలకు తుమ్మలపల్లిలో ప్రారంభమైన ప్రచారయాత్ర తమ్మలపల్లి, అన్నవరం, మలుపల్లి, కొణిజర్ల, సాలెబంజర, మేకలకుంట, తీగలబంజర, సింగరాయపాలెం, సిద్దిక్ నగర్, అల్లిపురం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో సిపిఎం అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించిం దన్నారు. ప్రధానంగా పోడు రైతుల పట్టాల కోసం పోరాడింది కేవలం సిపిఎం మాత్రమేనని గుర్తు చేశారు. పదవితో సంబంధం లేకుండా పోడురైతుల కోసం ఫారెస్టు, పోలీసు, రెవిన్యూ అధికారులు కందకాలు తీస్తుంటే అడ్డుకోవడం జరిగిందన్నారు. రైతాంగానికి అకాల వర్షాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న, తడిసిన వరి ధాన్యం కొనుగోలు చేయాలని, తెగులు పట్టిన మిరప రైతులను ఆదుకోవాలని పోరాటాలు చేసింది సిపిఎం మాత్రమే అన్నారు. కార్మిక, కర్షక, మహిళా, యువజన, విద్యార్థి, నిరుద్యోగుల, సామాజిక పోరాటాలు సిపిఎం చేసిందని అన్నారు. పోడు రైతులు, సకల ప్రజల మద్దతుతో వైరాలో సిపిఎం గెలుస్తుందని, నా గెలుపులో పోడురైతులు భాగ స్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. డబ్బు సంచులతో వచ్చే వారికి బుద్ధి చెప్పి సిపిఎంకు ఓటు వేసి డబ్బు రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు. తనను గెలిపిస్తే వైరా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ప్రజలందరి ఆశీస్సులు, ఆశీర్వాదాలతో సిపిఎం గెలుస్తుందని భూక్యా వీరభద్రం తెలిపారు. ఈ ప్రచార యాత్రలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, పారుపల్లి ఝాన్సీ, మండల నాయకులు కొప్పుల కృష్ణయ్య, అన్నవరపు వెంకటేశ్వర్లు, తాళ్ళపల్లి విజయ, భూక్యా విజయ, వీరభద్రం, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఖమ్మం నెంబర్‌వన్

- బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్



నవతెలంగాణ - ఖమ్మం

ఖమ్మం నగరంలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి ఖమ్మంను నెంబర్‌వన్‌గా నిలిపా అని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం నగరంలోని 13వ డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడారు. గతంతో ఖమ్మంను పోల్చుకుని చూడండి నెంబర్‌వన్‌గా నిలిపేందుకు ఎన్ని కోట్ల నిధులు తెచ్చామో తెలుస్తుందన్నారు. నిర్విరామంగా పని చేయడం వల్లే ఇంత ప్రగతి సాధ్యమైందన్నారు. ఖమ్మం ఈ స్థాయికి చేరటానికి చాలా శ్రమించానని తెలిపారు. ఇదే కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల తెలుగుదేశంలో మంత్రిగా, ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఖమ్మం ఎందుకు అభివృద్ధి చేయలేదో చెప్పాలన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు ఒక బట్టల షాప్ పెట్టాలంటే ఆలోచన చేసే వారని, కొత్తగూడెంలో పెట్టేవారని, నేడు ఖమ్మంలో అన్ని కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వచ్చాయని, హైద్రాబాద్, విజయవాడ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడ ఏర్పాటు చేశారని తెలిపారు. ఆయా మాల్స్ లో పని చేసేది మన పిల్లలు కాదా.. దాదాపు ఒక్కో మాల్ లో దాదాపు 150 మంది పిల్లలు పని చేస్తున్నారని, స్థానిక పిల్లలు చిన్నపాటి ఉద్యోగం చేస్తున్నారంటే అది కుటుంబానికి ఆసరా కాదా అన్నారు. ఇదంత ఖమ్మంలో జరిగిన అభివృద్ధి కాదా అన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, వల్లభనేని రామారావు, దొడ్డ కోటేశ్వరరావు, ఆడపా వెంకటేశ్వర్‌రావు, మోత్కూరు ప్రసాద్, వెంకటాద్రి నాయుడు, జట్ల ప్రసాద్, దొడ్డ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

జయశ్రీ ఇంటింటి ప్రచారం

ఖమ్మంనగరం 12వ డివిజన్ కార్పొరేటర్ చిరు మామిళ్ళ లక్ష్మీ ఆధ్వర్యంలో పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ అజయ్‌కుమార్ వదిన పువ్వాడ జయశ్రీ, వారి కోడలు సాయి శిరిణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఒకప్పుడు ఎలా ఉండేది ఖమ్మం.. ఇప్పుడు ఎలా ఉంది ఖమ్మం ప్రజలు గమనించి అభివృద్ధిని కొనసాగిస్తున్న అజయ్‌ని గెలిపిం చాలని కోరారు.

దూదేకుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించా

ఖమ్మంకార్పొరేషన్ : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్సిబంధంలో దూదేకుల సంఘం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూదేకుల సమస్యలు గురుంచి అసెంబ్లీలో మాట్లాడింది మీ అజయ్ ఖాన్ మాత్రమే అని, ఎన్నో ఏళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మీ సమస్యలను పట్టించుకోలేదన్నారు. మీ బిడ్డను మరోకసారి గెలిపిస్తే మీ దూదేకుల సంఘానికి రుణపడి ఉండి మీ అభివృద్ధికి పాటుపడతాను అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్లు ఆళ్ల నిరీషా అంజిరెడ్డి, ప్రశాంత లక్ష్మీ, ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్ షేక్ షకీన, దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సిద్దా సాహెబ్, ఎస్‌కె యాకూబ్ బాబా, తాజ్‌ఉద్దీన్, అమరగాని వెంకన్న, ఇస్మాయిల్, బాబా, రంజాన్ అలీ, సుల్తాన్, ఉసేన్ బీ, నాజర్, సైదులు, ఇస్మాయిల్, సైదాబి పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ- వైరా

వైరా నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గండగల పాడు, లక్ష్మీ పురం, మునలి మడుగు, పుణ్య పురం, సిరిపురం, పూసల పాడు, నారపనేని పల్లి, విప్పలమడక లింగన్న పాలెం, గరికపాడు, దాచాపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో మేళతాళాలతో ప్రజలు స్వాగతం పలికారు. పర్యటనలో కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, మచ్చా బుజ్జి, శీలం వెంకట నర్సిరెడ్డి, గద్దె మల్లి ఖార్జున రావు, మేడా సంపత్, కొలికొండ వీర భద్రం, దేవభక్తిని అర్జున రావు, తదితరులు పాల్గొన్నారు





పుల్లయ్య గెలుపు నల్లేరు మీద నడకే...

- ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా జననీరాజనాలు
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్యకు ఎన్నికల ప్రచారంలో వస్తున్న ఆదరణ చూస్తే పుల్లయ్య గెలుపు నల్లేరు మీద నడకే నని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అన్నారు. గత రెండు దశాబ్దాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన పోరాటాలతోనే ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, ఎన్నికల ప్రచారానికి వెళుతున్న పుల్లయ్యకు అడుగడుగునా జన నీరాజనాలు పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారని వంశీకృష్ణ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రామచంద్రుని పేట, కోయ నర్సాపురం, చెరుపల్లి, కొత్తపల్లి, కొమ్మనాపల్లి, పత్తిపాక, మారాయిగూడెం తూరుబాక, రేగుబల్లి గ్రామలలో పర్యటించి ప్రజల్ని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ భద్రాద్రి రాముడు దర్శనానికి ఎంతో మంది భక్తులు వస్తుంటారు పోతుంటారు కానీ ఎవరూ రాముడు దగ్గర స్థానికంగా ఉండరని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తే ఒకరు ములుగు మరొక వ్యక్తి వైద్యశాలకే పరిమితం అవుతారని ఆయన అన్నారు. కారం పుల్లయ్య గెలిస్తే అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో ప్రశ్నిస్తారని అన్నారు. గత 15 సంవత్సరాల నుండి అనేక ఉద్యమ పోరాటాలకు నాయకత్వం వహించిన పుల్లయ్యకు ప్రజా సమస్యలపై అవగాహన ఉందన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, మండల కమిటీ సభ్యులు కంగాల రాంబాబు, కొమరం చంటి, కూరం వీరభద్రం, మారాయి గూడెం సర్పంచ్ తొడం తిరుపతిరావు, జోగారావు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే సబ్బండ వర్గాలకు న్యాయం

- అభివృద్ధికి పట్టం కట్టండి
- విప్ రేగా కాంతారావు

నవతెలంగాణ-మణుగూరు





సీఎం కేసీఆర్ హయంలోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందని, అభివృద్ధికి పట్టం కట్టాలని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం మణుగూరు పట్టణంలో ఎన్నికల ప్రచారంలో గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ శ్రేణులు పూల వర్షంతో వారికి ఘన హారతి పట్టారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ పనిచేసే వారికి పట్టం కట్టండి పినపాక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా అన్నారు. విద్యుత్, వ్యవసాయం, వైద్య, విద్య రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధించాం ప్రతి కుటుంబ ఏదో రూపంలో ప్రభుత్వ సహాయం పొందుతున్నాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎట్లా ఉండే తెలంగాణ రాకపోతే మన బతుకులు ఆగమైపోతుండే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నో అద్భుత సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే శవంతంగా తీర్చిదిద్దారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో పాలన ఎట్లా ఉందో తెలంగాణలో ఎట్లుందో ప్రజలు ఆలోచించాలి ఆయన అన్నారు. స్వరాష్ట్రంలో ఊరు వాడల ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. రోడ్లు వేసినం, సీసీ రోడ్ల నిర్మించిన, వాగులపై వంతెనలు నిర్మించడంతోపాటు ప్రజలకు దురాభారం తగ్గిందాన్నారు. ఇలా ఎన్నో సౌకర్యాలు కల్పించుకున్నామని వివరించారు. రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రైతు బంధు ఎకరానికి మొదటి ఏడాది 12 వేల నుంచి ఐదు సంవత్సరాల కాలంలో 16 వేలకు పెంచి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. రైతు బీమా పథకం ద్వారా లక్ష మందికి పైగా రైతులు లబ్ధి పొందాలని 73 వేల కోట్లు రైతు బంధు పథకం ద్వారా అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు పలు పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని ఆయన పేర్కొన్నారు.

ప్రజల సమక్షంలో తేల్చుకుందాం..

- సాక్ష్యాలు లేని ఆరోపణలు చేయడం సిగ్గు చేటు
- నిరూపిస్తే నా ఆస్తి మొత్తం రాసి ఇస్తా....
- విలేకర్ల సమావేశంలో మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట



నాలుగు గోడల మధ్య కాదు...నడి రోడ్డుపై ప్రజల సమక్షంలో తేల్చుకుందాం, గిరిజన గూడాలకు వచ్చి గిరిజన ఎమ్మెల్యే పై సాక్షాలు లేని ఆరోపణలు చేయడం సిగ్గు చేటని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. బుధ వారం నాచారం గ్రామంలో మాజీ మంత్రి రేణుక చౌదరి చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. ప్రజాక్షేత్రంలో ఎవరైనా ఎక్కడైనా పర్యటించవచ్చు కానీ మాట్లాడే మాటల్లో నిజం ఉండాలి, ఎన్నికలు వచ్చాయని ఒక గిరిజన ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మబోరని, దళిత బంధు పథకంలో తాను అవినీతికి పాల్పడ్డారని రేణుక చౌదరి వ్యాఖ్యానించారని, తాను దళిత బంధు పథకంలో ఏ ఒక్క రూపాయి అయినా అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే నా ఆస్తి మొత్తం ప్రజలకు రాసిస్తానని అన్నారు. నిరూపించకపోతే ఆమె ఆస్థి మొత్తం ప్రజలకు రాసిస్తుందా అని సవాల్ విసిరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే డబ్బులు తీసుకునే అంత మూర్ఖుడిని కాదని, సహాయం కోరి గడప తొక్కిన ప్రతి ఒకరికీ తనకి తోచినంత సహయమే చేశారన్నారు. నియోజకవర్గంలో వంద మందికి దళిత బంధు అమలు అయిందని వాటిలో నేను అవినీతి చేశానని అంటున్నారని, మరి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నియోజకవర్గంలో చింతకాని మండలంలో నూరు శాతం దళిత బంధు అమలు చేశారని, మరి అక్కడి ఎంత మేరకు అవినీతి చేశారో రేణుక చౌదరి చెప్పాలని దుయ్యబట్టారు. తన జీవితంలో ఎప్పుడు ఎవరిని విమర్శించలేదని, మొదటిసారి రేణుక చౌదరిని విమర్శిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాబోతుందని ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ వైపు ఉండడం ఓర్చుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనీ...ప్రజలు అన్ని గమనిస్తున్నారని బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, పుల్లయ్య బాబు, రామారావు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు అష్టకష్టాలు

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ
- 45 ఏండ్లు నియోజకవర్గ అభివృద్ధిలో నా పాత్ర గణనీయం
- సీపీఐ అభ్యర్థి కూనంనేని

నవతెలంగాణ-పాల్వంచ



పట్టణ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీడీపీ, టీజేఎస్, ప్రజాపంథా బలపరిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కరకవాగు, సీతారామపట్నం, గట్టాయిగూడెం, వడ్డుగూడెం, శ్రీనగర్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, నవభారత్, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన వనమా వెంకటేశ్వరరావు అనే బీసీ వ్యక్తిని నాయకునిగా నిలబెట్టి ప్రజల పక్షాన అసెంబ్లీకి పంపానన్నారు. కానీ ఆయన అటు బీసీలను, కాంగ్రెస్ పార్టీని నయవంచన చేసి తన స్వార్థ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ చెంతన చేరి ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ఆయన కుమారుడు నియోజకవర్గంలోని కుటుంబాలను కూలుస్తూ రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. ఇటువంటి నాయకులకు ఓటు వేసి మన బతుకులను మనమే పాడు చేసుకోవద్దు అని ప్రజలకు సూచించారు. మరో వ్యక్తి సింహంలా జూలు విరుచుకుంటూ ప్రజలపై అనేక దండయాత్రలు చేసిన సంఘటన 2014 నుండి 18 వరకు చూసామన్నారు. ఇవన్నీ అనుభవించిన కొత్తగూడెం ప్రజానీకానికి తెలుసునీ, కూనంనేని సాంబశివరావు నీ పద్ధత, పట్టుదల నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పని చేసే వ్యక్తిగా తనకు మీ గుండెల్లో చోటు ఉందని విషయం తెలిసిందే అని అన్నారు. అనంతరం ప్రతి వార్డ్‌లో మహిళలు, యువకులు, వృద్ధులు నీరాజనాలు పట్టారు. ప్రచారంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలు నన్ను ఎంతగానో ఆప్యాయంగా ఆదరించారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు నేను సుపరిచితుని పేదల బడుగుల అభ్యున్నతి కోసం ఎన్నో రకాల ప్రజా సమస్యలపై పోరాటాలు చేసామన్నారు. ప్రతి ప్రాంతంలో ప్రతి గడప తనకు తెలుసని అన్నారు. ఎవరో వస్తారు ఏదో చెబుతారు మళ్ళీ కానరారు కానీ నేను మీ వాన్ని ఈ ప్రాంత నివాసిని మీ కష్టసుఖాల్లో మీ అండగా ఉండే నాయకున్ని, గతంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తులు నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని అన్నారు. 30న జరగబోవు ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీను, నాగ సీతారాములు, నూకల రంగారావు, టీడీపీ కనగాల అనంతరాములు నల్లమల వేణు, వీరమాచినేని రత్నాకర్, పొందూరి నరసింహారావు, వీరమాచినేని నరేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, ప్రజాపంథా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పిట్టల అర్జున్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లయ్య

నవతెలంగాణ-దమ్మపేట



ప్రజల సమస్యలు, కార్మికుల కోసం, రైతుల కోసం, అసంఘటిత కార్మికులు కోసం పనిచేసే మంచి వ్యక్తి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున్‌రావును గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, అశ్వారావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. గురువారం ముష్టి బండ గ్రామంలో ఉదయం 7 గంటల నుండి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుత్తీ కొడవలి నక్షత్రం గుర్తు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ముష్టి బండ గ్రామంలో మహిళలు, పేదలు పిట్టల అర్జున్‌కి హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డాలక్ష్మీనారాయణ, జీనుగుమిల్లి పార్టీ మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, మండల కమిటీ సభ్యులు ఎన్.వి.అప్పారావు, సీఐటీయూ కొండలరావు, కొలికపోగు శ్రీనివాసరావు, ప్రశాంత్, రాంప్రసాద్, లక్ష్మీనారాయణ, జగన్నాథ శ్రీనివాసరావు, రావివీర, వెంకట రావు, లచ్చన్న, జగపతి, అనిల్, శ్రీను, నాగేంద్ర, కొప్పుల శ్రీనివాసరావు, బోగ్యం నరసింహారావు పాల్గొన్నారు.

ప్రశ్నించే వారిని గెలిపించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



కార్మికులు, రైతులు కోసం ఎన్నో పోరాటాలు చేసిన అశ్వారావుపేట నియోజక వర్గ అభ్యర్థి పిట్టల అర్జున్ రావుని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం అన్నారు. గురువారం మండలంలో పలు పంచాయతీలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కష్ట జీవులు కోసం పోడు భూములు సాదన కోసం ఎన్నో పోరాటాలు సీపీఐ(ఎం) చేసిందన్నారు. కొందరు డబ్బుతో మరి కొందరు పార్టీలు మారుతూ పదవి దాహంతో వస్తున్నారని అలాంటి వాటికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ప్రశ్నించే వారు చట్టసభల్లో ఉంటే ప్రజలు గొంతు వినిపిస్తారని డబ్బు ఇచ్చి ఓటు వేయించుకునే వారు చట్ట సభల్లో గళం విప్పలేరని, ప్రజలు ఆలోచించి ప్రశ్నించే అర్జున్‌కి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయుకులు నాగేశ్వరరావు, కోటయ్య బాబురావు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారాయి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ద్విచక్ర వాహనంపై నాటు సారాయి తరలిస్తున్న వ్యక్తిపై గురువారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గురువారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఎస్సై పోటు గణేష్, స్టేషన్ సిబ్బంది కలిసి సింగారం గ్రామ శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద వస్తూ పోలీసులను చూసి కంగారు పడుతూ కనిపించాడు. పోలీసులు అతని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 30 లీటర్ల నాటు సారాయి ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు ద్విచక్ర వాహనంతో పాటు, నాటు సారాయిని స్వాధీనం చేసుకొని, వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా గుండువారిగుడెం గ్రామం యాటపాక మండలం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సురేష్‌గా తెలిపాడు. ఇట్టి నాటు సారాయిని చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నానని తెలిపాడు. ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమీకృత వ్యవసాయం మేలు..రైతులకు ఆర్ధిక లాభం

కేవికే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.నారాయణమ్మ

నవతెలంగాణ-కొత్తగూడెం

రైతులు సమీకృత వ్యవసాయం చేయడం ఎంతో మేలని, రైతులకు ఆర్ధిక లాభం వస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేవికే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.నారాయణమ్మ అన్నారు. గురువారం జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో పాల్వంచ మండలంలోని జగన్నాధపురం గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో సమీకృత వ్యవసాయ విధానంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ సమీకృత వ్యవసాయంలో భాగంగా వ్యవసాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు సాగు చేయడం, కోళ్ల పెంపకం, పశువుల పెంపకం, చేపల పెంపకం వల్ల రైతుకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. అనంతరం కేవికే విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.నవీన్ కుమార్ మాట్లాడుతూ కిసాన్ సారధి ద్వారా జిల్లాలో ఉన్నటువంటి 13వేల మంది రైతులకు వ్యవసాయ సమాచారంతో కూడిన లఘు సందేశాలను పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జేడీఎం. డాక్టర్.వెంకయ్య, నోడల్ అధికారి వెంకటరత్నం, గ్రామ రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

కూనంనేనిని గెలిపించాలి

నవతెలంగాణ-కొత్తగూడెం

ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్, సిపిఎం, టీజేఎస్, ప్రజా సంఘాలు బలపరుస్తున్న సిపిఐ పార్టీ అభ్యర్థి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కంకికోడవలి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని ప్రదేశాల్లో గురువారం సాయంత్రం ఏఐటియూసీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు క్రిష్టాఫర్, నాయకులు నరసయ్య, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, రాము, గుర్రం శ్రీను, జి.రాజు, నాగరాజు, రమేష్, సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా
- జిల్లా అధికారులకు ఆదేశాలు
- శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-పాల్వంచ

ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలని పోలింగ్ ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం మినీ సమావేశపు హాల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు సన్నద్ధంపై జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ డాక్టర్ వినీత్, సాధారణ పోలింగ్ పరిశీలకులు రిటర్నింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు శాంతి పదవతర అంశం అత్యంత ప్రధానమని అన్నారు. ఈ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలతో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో వ్యక్తులు గుమిగూడకుండా ప్రశాంతంగా ఉండేందుకు 144 సెక్షన్ అమలు చేయాలని చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు వేసి ఉండకుండా తిరిగి వెళ్లే విధంగా చర్యలు చేపట్టారన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి ఈవీఎంలు రవాణాల పోలీస్ బందోబస్తు తరలించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న మెటీరియల్ అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. వికలాంగులకు, 80 ఏండ్లు నిండిన వయోవృద్ధులు హెూమ్ ఓటింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నాయన హోమ్ ఓటింగ్ ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని చెప్పారు. నిర్వాణపై నియోజకవర్గాల వారీగా షెడ్యూల్ రూపొందించి పోటీచే అభ్యర్థులకు సమాచారం అందించి ఏజెంట్ సమక్షంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లాలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో నాలుగు ఎస్టీ ఒక సాధారణ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయని, ఈ ఐదు నియవర్గాల పరిధిలో 96643 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగానికి 1098 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పట్టణ ప్రాంతంలో 181, గ్రామీణ ప్రాంతాల్లో 917 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం పోలింగ్ కేంద్రాలను 701 లోకేషన్లో ఉన్నాయని వీటిలో 320 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 659 పోలింగ్ కేంద్రాలకు లోపల 269 పోలింగ్ కేంద్రాలకు వెలుపల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలన చేరినట్లు చెప్పారు. పూర్తి చేసామని పంపిణీ చేయబడిన 451 కార్డులు 450 కార్లు బిఎల్వోలు ద్వారా పంపిణీ చేశామని 11 కార్డు ద్వారా చిరునామాల్లో నివాసం ఉండనీ కారణంగా పంపిణీ చేయడానికి అవకాశం లేకపోయిందని చెప్పారు.

1098 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు వన్ టు ఫైవ్ శాతంతో 2435 బ్యాలెట్ యూనిట్లు వన్ టు ఫైవ్ శాతంతో 1790 కంట్రోల్ యూనిట్లు 140 శాతంతో 1777 టీవీ ప్యాడ్ సిద్ధం చేసినట్లు చెప్పారు. జిల్లాలో 5421 మందికి ఇతర జిల్లాలో ఓటు హక్కు వినియోగానికి 2586 పోస్టల్ బ్యాలెట్ జారీ చేసినట్లు వివరించారు. ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలతో పటిష్టబందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పోలింగ్ మెటీరియల్ తరలింపులో పోలీస్ ఎస్కార్ట్‌తో తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సాధన పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఇల్లందు

మండలంలోని లచ్చగూడెం గ్రామ పంచాయతీ కొమ్ముగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్, న్యూ డెమోక్రసీ పార్టీల 140 కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే హరిప్రియ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి హరిప్రియ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి మద్దతుగా కాంగ్రెస్, న్యూ డెమోక్రసీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామా ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరడం సంతోషమన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఇప్పటికే ఎంతో అభివృద్ధి జరిగిందని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసుకుందామని హరిప్రియ నాయక్ తెలిపారు. పార్టీలో చేరిన వారికి భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ సర్కార్ అమలు చేసిన సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలని పులుపు నిచ్చారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని ఈ తొమ్మి దిన్నర సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మూడోసారి అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలన్నారు. వీరంతా స్థానిక ఉప సర్పంచ్ మాలోత్ రాందాస్, వార్డు సభ్యులు మూడు విజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, న్యూ డెమోక్రసీ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, ఉపాధ్యక్షులు బానోత్ రమేష్, మండల కో ఆప్షన్ గాజి, నాయకులు మూడు హనుమా, సురేష్, శంకర్, ప్రసాద్, శ్రీను, పాల్గొన్నారు.



బీఆర్ఎస్ గెలుపు ఖాయం


నవతెలంగాణ-మణుగూరు

పినపాక నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలవడం ఖాయమని సీనియర్ నాయకులు గురజాల గోపి అన్నారు. గురువారం మణుగూరు మండలంలోని రాజీవ్ గాంధీనగర్‌లో రేగా కాంతారావు ఆశీస్సులతో పినపాక నియోజకవర్గ నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ నగర్ మహిళా గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. రాజీవ్ గాంధీ నగర్ గ్రామ మహిళ ప్రెసిడెంట్‌గా చింతా గాయత్రి, వైస్ ప్రెసిడెంట్‌గా మహదేవుని లావణ్య, ట్రెజరర్‌గా కన్నాపురం-వసంత, సెక్రటరీగా బూర్ల స్వరూప, జాయింట్ సెక్రటరిగా పంచగిరి మల్లికమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురిజాల గోపి ముట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో రేగా కాంతారావు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లెకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెలటూరి సతీష్ రాజా, పర్వతనేని నరసింహారావు, జావీద్ పాషా బూర్గుల కిరణ్ మోహన్, సతీష్ తదితరులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

25, 27 తేదీల్లో ఎన్నికల ప్రచారం

హాజరు కానున్న రాష్ట్ర, జాతీయ నాయకులు

- విజయవంతానికి జిల్లా నాయకులు పుల్లయ్య పిలుపు



నవతెలంగాణ-అశ్వారావుపేట

ఎన్నికల ప్రచారం గడువు సమీపించటంతో మూడో విడత పార్టీ ప్రచారాన్ని ఉధృతం చేయాలని, అందుకోసం శాఖల వారీ ప్రచారాన్ని విస్తృత పరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్‌లో మండల కమిటీ సభ్యులు సోడెం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ, శాఖా కార్యదర్శుల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఈ నెల 25న అభ్యర్థి అర్జున్ రావు పిట్టల ప్రచారానికి సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు సాయి బాబా, బి.వెంకట్‌లు, 27న జరిగే ద్విచక్ర వాహన ర్యాలీకి తెలంగాణ-ఆంధ్ర రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు, వి.వెంకటేశ్వర్లు హాజరు అవుతారని పుల్లయ్య తెలిపారు. ఈ రెండు ప్రచార కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు, సానుభూతి పరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు మాట్లాడుతూ స్థానిక నాయకులు, కార్యకర్తలు సానుభూతి పరుల ఓట్లను ప్రభావితం చేస్తారని, స్థానికంగా ఉన్న ప్రతీ నాయకుడు ఇంటింటి ప్రచారంలో పాల్గొని పార్టీ ఓట్లు పెంపుదలకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి చిరంజీవి, మండల కమిటీ సభ్యులు మడిపల్లి వెంకటేశ్వరరావు, తగరం నిర్మల, సీతారామయ్య, తగరం జగన్నాధం, మురళి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | నవంబర్ 24-2023 | www.navatelangana.com

కార్మిక పక్షపాతి సీపీఐ(ఎం)

- **అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించుకుందాం**

నవతెలంగాణ-చర్ల

కార్మికులు, ఉద్యోగుల వివిధ సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్మిక పక్షపాతిగా ఉన్న సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని కొయ్యూరు రామజనం పురంలో సీఐటీయూ మండల నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు శ్యామల వెంకట్, కొమరం కాంతారావు మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇద్దరూ భద్రాచలం నియోజవర్గం



అభివృద్ధిని విస్మరించారని వారు విమర్శించారు. సమస్యలపై పోరాడుతున్న కార్మికులకు ఉద్యోగ సమస్యల స్థానిక ఎమ్మెల్యే ఏనాడూ పట్టించుకోలేదని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలోనూ, బీఆర్ఎస్ మేనిఫెస్టోలోను ఎక్కడా కూడా కాంట్రాక్ట్ ఉద్యోగులకు రూ.26,000 కనీస వేతనం, ఉద్యోగ భద్రత కాంట్రాక్టర్ వ్యవస్థ రద్దు, అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, ఖాళీ పోస్టులు భర్తీ వంటి కీలక డిమాండ్స్ పొంద పరచకుండా విస్మరించారని వారు నిప్పులు చెరిగారు. 30న జరిగే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సిఐటియు విజ్ఞప్తి చేస్తుందని వెంకట్ కోరారు. సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసే విధంగా మనం కృషి చేయాలని మన కోసం పోరాడే ఎర్రజెండా అభ్యర్థిని గెలిపించుకోవాలని సీఐటీయూ కోరుకుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, పంజా రమేష్, సాంబా, పుల్లయ్య, కన్నయ్య వీరస్వామి, తగితరులు పాల్గొన్నారు.

చిన్నారిని తీవ్రంగా కరిచిన కుక్క

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

పాఠశాలకు వెళ్తున్న చిన్నారి బాలికను ఓ కుక్క తీవ్రంగా కరిచిన ఘటన ఆళ్ళపల్లి మండలంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్కోడు గ్రామానికి చెందిన సమ్మయ్య, ఝాన్సీ దంపతుల కూతురు శ్రీనిత్య ప్రభుత్వ పాఠశాలకు వెళ్తున్న క్రమంలో మర్కోడు ఆటో సెంటర్ వద్ద సమూహంగా ఉన్న 6 కుక్కల్లో ఓ కుక్క శ్రీనిత్య మీదకు వచ్చి చేతిపై, కాలు, తొడ భాగంలో తీవ్రంగా కరిచి గాయపరిచింది. సెంటర్‌లో ఉన్న పలువురు ఘటనను చూసి కుక్కను తరిమేశారు. విషయం బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో వచ్చి కూతురిని చికిత్స నిమిత్తం ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి బాలికను ఇంటికి పంపించారు. నిత్యం మర్కోడు సెంటర్‌లో సమూహంగా కుక్కలు ఉంటున్నాయని, రాకపోకలు సాగించే బాటసారులపై గతంలోనూ దాడి చేశాయి. ప్రస్తుతం దగ్గర పాటులో జనాలు ఉండటంతో సరిపోయింది. లేకుంటే మా పాప ప్రాణాలతో మాకు దక్కేది కాదని, ఇకనైనా సంబంధిత అధికారులు కుక్కల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీనిత్య తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం**

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన సేవలు అందిస్తానని భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మహదేవపురం, అచ్యుతాపురం, లక్ష్మీనగరం, వర్క్ షాప్ గ్రామాలలో పర్యటించి ఓటర్లను కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానుందని తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే భద్రాద్రి అభివృద్ధితో పాటు మన ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వ్యాపారస్తులను కలిసి తన గెలుపు కోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కనితి రాముడు, దిశ సభ్యులు మట్ట వెంకటేశ్వరరావు (శివాజీ), గౌరవరం సర్పంచ్ సోడి జ్యోతిలతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

- **కండువా కప్పి ఆహ్వానించిన వనమా**



నవతెలంగాణ-పాల్వంచ

పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గద్దెల రమేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పటి నుంచి ఇప్పటివరకు నమ్ముకున్న పార్టీ కోసమే పని చేసిన నేను కార్యకర్తలు, ప్రజలు సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మండల అధ్యక్షుడైన నాకు మండలంలో ఎటువంటి సమాచారం ఇవ్వక పోవటం వల్లనే పార్టీ మారానని గద్దల రమేష్ అన్నారు. ఇన్నేళ్లు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు, 2014 నుంచి కాంగ్రెస్ పార్టీకి సహకరించి తోడు ఉండి నడిపించిన కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

- **పార్టీలోకి ఆహ్వానించిన విప్ రేగా**

నవతెలంగాణ-బూర్గంపాడు

బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీలో విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో గురువారం అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బూర్గంపాడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బత్తుల రాజేష్, టి.మోహన్ రావు, సిరికొండ నరేష్, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు సామ సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాసిరెడ్డి హరీష్ రెడ్డి, కొండ ప్రేమ్ గౌడ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విప్ రేగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సాయి మందిరంలో కార్తీక మాస అన్న సమారాధన

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరములో గురువారం కార్తీక మాసం పురస్కరించుకొని ఉదయం బాబా వారికి పాలతో అభిషేకం అర్చనలు జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణ ఆభరణాలు ధరింప చేశారు. కీర్తిశేషులు కురిచేటి పాండురంగారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానం జరిపారు. సుమారు 2,700 మంది స్వాములు, భక్తులు పాల్గొన్నారు. కురిచేటి శ్రీనివాసరావు, రజినీ దంపతులను ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి ప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్ శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేటీఆర్ సమక్షంలో చేరిన సీతంపేట ఎంపీటీసీ

నవతెలంగాణ-ఇల్లందు



నియోజకవర్గంలోని గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగమణి గురువారం హైదరాబాద్లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్, మండలపార్టీ ఉపాధ్యక్షులు బుడిగ మురళి గౌడ్, తదితరులు ఉన్నారు.



తపాలా సేవలు గ్రామాలకు విస్తరింప చేయండి

- **తపలాధికారి వి.సుచేందర్**

నవతెలంగాణ-చర్ల

తపాల సేవలను క్షేత్రస్థాయి గ్రామాలలో కూడా విస్తరింప చేయాలని ఐపీఓ వి.సుచేందర్ ఆ శాఖ ఉద్యోగులకు సూచించారు. గురువారం చర్ల మండలంలో లింగాపురం బ్రాంచ్ ఆఫీసులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవడం కోసం పోస్టల్ శాఖను ఆదరించాలని ఆయన కోరారు. గ్రామస్థాయిలో అన్ని రకాల పథకాలకు అనుసంధానం చేస్తూ ఉన్న తపాలా శాఖను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐపీఓ సబ్ పోస్ట్ మాస్టర్లు బి.కనకాచారి, టి.సురేష్, ఎంఓలు పి.ఆనందగోపాలరావు, ఎం.దుర్గాప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టీజీబీకేఎస్ ఫిట్ సెక్రటరీ దాడిని ఖండించండి

- **బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్**

నవతెలంగాణ-మణుగూరు



కొండాపురం భూగర్భ ఘనిలో మైనింగ్ సూపర్వైజర్ పై టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ దాడిని ఖండించాలని సింగరేణి కాంగ్రెస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై.గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కెపి యూజీ మైన్‌లో మైనింగ్ సూపర్వైజర్ పై టీజీబీకేఎస్ పిట్ సెక్రటరీ దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. మైన్‌లో పని ప్రదేశానికి వెళ్లవలసిందిగా చెప్పిన మైనింగ్ సూపర్వైజర్‌పై టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ ఒక బాధ్యతగల ఫ్యాన్ ఆపరేటర్‌గా విధులకు వెళ్లాల్సిందని, కానీ వెళ్లకుండా నీవు నాకు పని చెప్పేది ఏంట్రా అంటూ దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. కేపీయూజీ మైన్ మేనేజర్ అండదండలతోటే పిట్ సెక్రటరీ దాడులకు దిగుతున్నారని తెలిపారు. తనపై దాడి జరిగిందని సూపర్వైజర్ మేనేజర్‌కు వివరిస్తుండగా మేనేజర్ రూమ్‌లోకి వచ్చి కూర్చితో దాడి చేసి మేనేజర్ బల్లపై ఉన్న పేపర్ వెయిట్‌తో దాడి చేయడానికి ప్రయత్నించాడని ఇంత జరుగుతున్నా మేనేజర్ ఏమీ తెలియనట్టు వ్యవహరించడం దేనికి సంకేతం అన్నారు. అతనిపై పలుమార్లు పై అధికారులు సూపర్వైజర్లు, ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం అని తెలిపారు. ఈ సంఘటనలో మైనింగ్ సూపర్వైజర్ పై దాడికి పాల్పడిన టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా యాజమాన్యాన్ని కోరుతున్నామని తెలిపారు.

ధరణి ఒక పెద్ద మోసం

నవతెలంగాణ-మణుగూరు



ధరణి ఒక పెద్ద మోసమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ధరణి లక్షల మంది పేద, మధ్యతరగతి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కొంతమంది అవినీతి అధికారులు, దళారులు కలిసి భూములు లేకున్నా గత 40-50 సంవత్సరాలు నుండి పట్టాదారులుగా ఉండి అన్ని హక్కులు పొందుతున్నారని తెలిపారు. పేద రైతులు ఏమి చేయాలో ఆ భూములు ఎలా తిరిగి హక్కులు పొందాలో తెలియక రెవెన్యూ అధికారులు, కలెక్టర్ల చుట్టూ తిరుగుతున్నారని, కొన్ని వేల ఖర్చు పెట్టుకున్నప్పటికీ నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొన్ని సంవత్సరాల నుండి ఉన్నపట్టా భూమిని రికార్డులో (ప్రొబిటెడ్)గా మారుస్తున్నారని, అంటే నిషేధిత భూమి, ప్రభుత్వ భూమికింద మార్చుడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు వారి ఇష్టం వచ్చిన అధికారులను వేయించుకొని వారికి ఇష్టం లేని వారి భూములను రికార్డుల నుంచి తొలగించి ఎమ్మెల్యేలు ప్రభుత్వ, ఫారెస్ట్ భూములను కబ్జా చేసుకుని వారి ఇష్టారాజ్యంగా చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇలాంటి ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు.

హరిప్రియను మరోసారి ఆశీర్వదించండి

- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- మడత విస్తృత పర్యటన

నవతెలంగాణ-ఇల్లందు

కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే హరిప్రియకు మరోసారి అవకాశం ఇచ్చి గెలిపించాల్సిందిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత మడత వెంకట గౌడ్ కోరారు. ఈ నెల 30వ తారీఖున జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ 20, 21వ వార్డుల్లో మాజీ కౌన్సిలర్ రవి నాయక్, కొండపల్లి సరిత ఆధ్వర్యంలో ప్రతి గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. అనంతరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజలు



బ్రహ్మరథం పడుతున్నారు. ఎప్పటికప్పుడు వార్డు సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే వాటిలో సమస్యలను పరిష్కారం కానీ వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఈ పరిష్కారం కొరకు కృషి చేస్తామన్నారు. ఇల్లందు చరిత్రలో ఎవరు ఊహించని రీతిగా విశ్లేషలకు అందని విధంగా ఐదున్నర కోట్ల రూపాయలతో నందు బస్ డిపో ఏర్పాటు చేశారని, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ తరుపరి 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటుకు సంబంధించిన జీవోను కూడా వచ్చే విధంగా కృషి చేశామన్నారు.

అభివృద్ధి చేయడంలో ఇతర నియోజకవర్గాల కన్నా ముందంజలో ఉన్నామని, 30వ తారీఖున జరుగు అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి నాయక్, దండు సారయ్య, స్వామి నాయక్,యాకుబ్, ఎస్.గిరి, సదానందం, ఆర్. శ్రీను,యం.శ్రీను, నరసింహారావు, రాజేష్, వివేక్, సంపత్, సందీప్, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

నవతెలంగాణ-పినపాక



గ్రామ పంచాయతీల పరిశు భ్రతలో గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర మరువలేనిదని, గ్రామపంచాయతీ పరిధిలో పారిశు ద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ ప్రతిరోజూ నిర్వహించాలని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఈ బయ్యారం, పాత రెడ్డిపాలెం, జగ్గారం, వెంకటరావుపేట గ్రామపంచాయతీలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ పైప్ లైన్ స్వల్ప మరమ్మతులు ఉండడం వలన రహదారిపై నీరు నిలిచిందని దానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేసినట్లుగా తెలిపారు. ప్రతిరోజు గ్రామాలలో ట్రాక్టర్ ద్వారా తిరుగుతూ చెత్త సేకరణ చేయాలని, ఆ చెత్తలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని తెలియజేశారు. డ్రైనేజీలలో నీరు నిలవకుండా చూడాలని బ్లీచింగ్ సైతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఇల్లందు

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో వార్డు కౌన్సిలర్ తోట లలిత శారదా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ నాయక్‌ని గెలుపుని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిప్రియ నాయక్ తన పాలనా కాలంలో 6వ వార్డు నందు చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాలని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ నాయక్‌ని ఈ నెల 30వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-టేకులపల్లి

టేకులపల్లి మండలంలో పురుగు మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. ఎస్ఐ రమణారెడ్డి కథనం ప్రకారం మండలంలోని తొమ్మిదవ తండకు చెందిన గుగులోత్ నవీన్ (25) మద్యానికి బానిసై ఈ నెల 18వ తారీఖున పురుగుమందు సేవించడంతో గమనించిన కుటుంబీకులు కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. భార్య కళ్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో సౌత్ జోన్‌కి ప్రియదర్శిని విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-కొత్తగూడెం



వరంగల్ కిట్స్ కాలేజీలో ఈ నెల 22వ తేదీన జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో45 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కొత్తగూడెం ప్రియదర్శని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న సిహెచ్.గంగాభవాని సౌత్ జోన్, వెస్ట్ జోన్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్‌లో, నన్నయ యూనివర్సిటీ, రాజమండ్రిలో జరిగే సౌత్ జోన్‌కు ఎంపికైందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నహీం పాషా, వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పిడి కాశిమల్ల రమేష్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

కళాబృందాలతో ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు, జిల్లా సమాచార శాఖ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఓటు వినియోగించుకోవాలని కొత్తగూడెం ప్రియదర్శిని డిగ్రీ, అండ్ పీజీ కాలేజీలో గురువారం మాట- పాటలు ద్వారా అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీమ్ లీడర్ పాగి వెంకన్న, పమ్మి రవి, యంగల కుమార్, బొమ్మెర గోవింద గురవయ్య, నకిరికంటి వెంకటేశ్వర్లు, కొండ్రు హుస్సేన్ తదితర బృందం కళారూపాలలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ పాషా, వైస్ ప్రిన్సిపాల్ రాయల్ వివేక్, పి.డి కాశిమల్ల రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సింగరేణి పరిరక్షణ

- ప్రచారంలో వనమా

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి సంస్థ ప్రయివేట్ పరం కాకుండా రక్షించాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని కొత్తగూడెం నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా మెయిన్ వర్క్ షాప్‌లోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయిన్ వర్క్‌షాప్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంలో సింగరేణి కార్మికులకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు. మళ్ళీ మన ప్రభుత్వం ఏర్పడితే సింగరేణి కార్మికులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని చెప్పారు. బీఆర్ఎస్‌తోనే సింగరేణి పరిరక్షణ అవుతుందని చెప్పారు. కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.



అడ్డకూలీలకు అండగా ఉంటా....వనమా

అడ్డకూలీలకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా ఎన్నికల ప్రచారంలో కూలీలకు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో కూలీల అడ్డపై ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని కూలీలకు వివరించారు. తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నామని మీకే ఓటు వేస్తామని కూలీలు తెలిపారు.

నేడు రోడ్ షో...

- హాజరుకానున్న ప్రియాంక గాంధీ, డి.రాజా
- జయప్రదం చేయాలి సీపిఐ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-కొత్తగూడెం

కాంగ్రెస్, సిపిఎం, టిడివి, తెలంగాణ జన సమితి, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా, సామాజిక ప్రజా సంఘాలు బలపరిచిన కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయం కాంక్షిస్తూ కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా శుక్రవారం 24వ తేదిన కొత్తగూడెంలో మధ్యాహ్నం మూడు గంటలకు పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఎన్నికల ప్రచారం, రోడ్ షో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాష గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం

నవతెలంగాణ-టేకులపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య దళసింగ్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని సుక్కాలబోడు గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు వివరించి ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే లభిస్తాయని, కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్ల పాలనలో ప్రజలకు కావాల్సిన అభివృద్ధిని చూపెట్టిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ చేయబోయే పనులను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బానోతు హరిలాల్, సర్దార్, ప్రవీణ్, రమేష్, వీరన్న, మల్సూర్, స్వామి, రాము, పవన్, మంగీలాల్, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

తొలి మహిళా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవీ మృతి

- కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం

నవతెలంగాణ-కొత్తగూడెం

సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఫాతిమా బీవీ (96) గురువారం మృతి చెందారు. ఆమె మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ జోహార్లు అర్పించింది. తన సుదీర్ఘమైన కెరీర్‌లో, దివంగత జస్టిస్ బీవీ దేశవ్యాప్తంగా మహిళలకు రోల్ మోడల్‌గా పనిచేశారని, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. కేరళలోని పండలం నుండి వచ్చిన జస్టిస్ బీవీ తన పాఠశాల విద్యను పతనంతిట్టలోని కాథోలికేట్ హైస్కూల్‌లో పూర్తి చేశారని, త్రివేండ్రంలోని యూనివర్సిటీ కళాశాల నుండి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్‌లో డిగ్రీని పొందారు. ఆమె ప్రభుత్వ న్యాయ కళాశాల నుండి తన బ్యాచిలర్ ఆఫ్ లా డిగ్రీని పొంది 1950 నవంబర్ 14న న్యాయవాదిగా నమోదు చేసుకున్నారని తెలిపారు. 1950లో కేరళలోని దిగువ న్యాయవ్యవస్థలో తన వృత్తిని ప్రారంభించిన బీవీ, తక్కువ కాలంలోనే కేరళ సబార్డినేట్ జ్యుడీషియల్ సర్వీసెస్‌లో మున్సిఫ్‌గా, సబార్డినేట్ జడ్జిగా, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌గా, జిల్లా అండ్ సెషన్స్ జడ్జిగా, ఒక క్రమ పద్ధతిలో, అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్‌లోని జ్యుడీషియల్ సభ్యురాలిగా, 1983లో హైకోర్టు న్యాయమూర్తిగా, 1989లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఉన్నత న్యాయ వ్యవస్థకు నియమించబడిన మొదటి మహిళా న్యాయమూర్తి. ఆసియాలో మొదటి మహిళా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా గుర్తింపు పొందారు.ఆమె పదవీ విరమణ తర్వాత జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలిగా పనిచేశారు.ఆమె గవర్నర్‌గా ఉన్న సమయంలో తమిళనాడు విశ్వవిద్యాలయం ఛాన్సలర్‌గా కూడా పనిచేశారు.1990లో డి.లిట్, మహిళా శిరోమణి అవార్డు అందుకున్నారు. ఆమెకు భారత్ జ్యోతి అవార్డు, అమెరికా-భారత్ వ్యాపార కౌన్సిల్ వారి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు కూడా లభించిందని కొత్తగూడెం బార్ కౌన్సిల్ సంతాపం ప్రకటించారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ-టేకులపల్లి

మండలంలోని పాత తలకలపూడి గ్రామంలో సీపీఐ బలపరిచిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కోసం ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుగులోతు రామచందర్, ఏఐటీయూసీ మండల వైస్ ప్రెసిడెంట్ ఆయిత శ్రీరాములు, సహాయ కార్యదర్శి వాసం భద్రయ్య, కమల్ రాంబాబు, నరేష్, భారతి, విద్యా కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆళ్ళపల్లి మండలంలోని 11 పోలింగ్ స్టేషన్లలో సర్వం సిద్ధం చేసినట్లు స్థానిక ఎంపీడీవో రామారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీసం మౌలిక వసతులు కల్పించడానికి గాను ఎంపీఓ బత్తిని శ్రీనివాసరావుతో పాటు 11 పోలింగ్ స్టేషన్లను సందర్శించినట్టు తెలిపారు. ఎన్నికలకు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించామన్నారు. పోలింగ్ స్టేషన్లో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, ఓటు వేయడానికి వచ్చే వికలాంగులకు ర్యాంపు సౌకర్యం, ఓటర్లకు మంచినీటి సౌకర్యం, బాత్రూం, తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, నాగరాజు, అన్వేష్, రమేష్, జీవన్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

పొంగులేటి....! ఆరు గ్యారెంటీలు సరే...



మొదటిపేజీ తరువాయి

నెరవేర్చకుండా విస్మరించిందని విమర్శించారు. కొద్దిపాటి సంక్షేమ పథకాలతో అరకొరగా మేలు జరిగిన, సంపూర్ణ పరిష్కారాలు చూపలేకపోయిందన్నారు. కష్టజీవుల సమస్యల పరిష్కారమే ఎజెండగా తీసుకొని రాష్ట్రంలో 19 స్థానాలను సిపిఎం పోటీ చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో సిపిఐ(ఎం) అధికారంలోకి రాకపోయినా, చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా అధికారం చేపట్టే పార్టీలకు అసెంబ్లీలో వారి మెడలు వంచి ముల్లు కర్రలా ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తుందన్నారు. కమ్యూనిస్టులు లేని చట్టసభలు పూజారిలేని దేవాలయం వంటిదన్నారు. అసెంబ్లీలో పోట్లాడేవాడు, అడ్డు తగిలేవాడు, ప్రశ్నించేవాడు లేకపోతే పాలక పార్టీలు వారి ఇష్టారాజ్యంగా ప్రజా సంపదను దోపిడీ చేస్తారన్నారు. అందుకే తగిన సంఖ్యలో కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపించాల్సిన అవసరాన్ని విజ్ఞులైన ఓటర్లు ఇప్పటికైనా గుర్తించాలన్నారు. పాలేరులో నేడు పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కందాల ఉపేందర్ రెడ్డి ఏనాడైనా రోడ్లెక్కి ఉద్యమాలు, ధర్నాలు, ఆందోళన చేశారా? అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించిన దాఖలాలు ఉన్నాయా? అంటూ ప్రశ్నించారు. పూటకో జండా మార్చే నాయకులు, కాంట్రాక్టర్లకు డబ్బు ధ్యాసే తప్ప ప్రజా సమస్యలు పట్టవన్నారు. కందాల కాంగ్రెస్లో గెలిచి బిఆర్ఎస్ లో చేరారని, గతంలో సిపిఎం మద్దతుతో వైయస్సార్ పార్టీ తరపున ఎంపీగా గెలిచిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అవకాశవాదం కోసం సిపిఐ(ఎం)ను, వైసీపీని మోసం చేసి బీఆర్ఎస్ లో చేరారన్నారు. తద్వారా 28 వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు దక్కించుకున్నారన్నారు. తిరిగి టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో బిజెపితో మంతనాలు చేసి బేరం కుదరకపోయేసరికి కాంగ్రెస్లో చేరి ఊరురా తిరుగుతూ పాలేరును ఉద్ధరిస్తానంటూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో టిఆర్ఎస్ గెలిచిన కాంగ్రెస్ గెలిచిన అధికారం చేపట్టేది మాత్రం తామేనంటూ బిజెపి పార్టీ వారు గట్టిగా చెబుతున్నారన్నారు. అమ్ముడుపోయే నాయకులను దృష్టిలో పెట్టుకొని మాత్రమే విశ్వాసంతో మాట్లాడుతున్నారన్నారు. ఇట్లాంటి రంగులు మార్చే రాజకీయాలను ప్రజలు నమ్మొద్దని, భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. నీతికి నిజాయితీకి నిలువుటద్దంగా, ఉద్యమ చరిత్ర కలిగి ఎత్తిన జెండాను దించకుండా మాట తప్పకుండా మడమ తిప్పకుండా కడదాకా కష్టజీవుల కోసం పోరాడుతున్న తన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ మాట్లాడుతూ 15 ఏళ్ల వయసులోనే ఎర్రజెండాను చేతపట్టి గత 50 ఏళ్లుగా కష్టజీవుల కోసం అనునిత్యం కృషి చేస్తున్న ఉద్యమిస్తున్న పోరాట చరిత్రకలిగిన నాయకుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. శ్రీనివాస్ రెడ్డి కోట్లు కుమ్మరించి ఓట్లు ఓట్లు దండుకొని పెట్టిన డబ్బుకు 100 రెట్లు ఎలా సంపాదించాలో ఆలోచించే వ్యక్తి అన్నారు. తెలుగు ప్రజల మనోభావాలను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బిజెపి పార్టీకి తాకట్టు పెట్టడానికి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. అటువంటి జగన్మోహన్ రెడ్డికి నమ్మిన బంటుగా ఈ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవహరించడం నిజం కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి పొంగిలేటికి అవినాభావ సంబంధాలు ఉన్నాయనడం నిజం కాదా అని ప్రశ్నించారు. బిజెపి జగన్మోహన్ రెడ్డి లు కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి వారిని తయారుచేసి కాంగ్రెస్ లో చేర్చి అనంతరం బిజెపి రాజకీయాలను తెలంగాణపై రుద్దడానికి కుట్ర చేస్తున్నారన్నారు. బిజెపి కను సన్నల్లోనే ఈ రాజకీయాలు కొనసాగుతున్నాయన్నారు. శ్రీనివాస్ రెడ్డికి వేసే ఓటు జగన్మోహన్ రెడ్డికి, బిజెపికి వేసినట్టేనని తద్వారా తెలంగాణను బిజెపికి మతోన్మాదులకు కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కుట్రలను తిప్పి కొట్టాలంటే కష్టజీవుల కోసం పోరాడే మార్క్సిస్ట్ పార్టీ యోధుడు తమ్మినేని వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అత్యధిక ఓట్లేసి కార్పొరేట్ శక్తులకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, శీలం అప్పారావు, డేగల వెంకటేశ్వరరావు, రాసాల నవీన్, ఎడ్ల తిరుపతిరావు, బెల్లం లక్ష్మి, సిరికొండ ఉమామహేశ్వరి, తమ్మినేని సంఘమిత్ర, భాగం హేమంత్, చింతలపాటి భాస్కర్, పెదపాక భాస్కర్, రావెళ్ల అజయ్ కుమార్, కూచిపూడి శ్రీదేవి, కొప్పుల జానకి, పెదపాక మల్లేశ్వరరావు, సాహితి, గండు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పోడు సాగుదారుల, ప్రజా సమస్యలపై పోరాడిన యర్రా శ్రీకాంత్‌ను గెలిపించండి

మొదటిపేజీ తరువాయి



నియోజకవర్గం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ రోడ్డు షోను జయప్రదం చేయలని సీపీఎం త్రీ టౌన్ కమిటీ నేతలు పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం త్రీ టౌన్ ఏరియాలో కార్మిక సంఘాలు పార్టీ నాయకులతో కలిసి సిపిఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ సమావేశం, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించగలరని కోరారు. అదేవిధంగా శుక్రవారం ఉదయం 8 గంటలకు ఖమ్మం గాంధీచౌక్ నుంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ రోడ్డు షో కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని మీరందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, మద్ది సత్యం, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పథకాలే నన్ను గెలిపిస్తాయి..

-నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశా

-మెచ్చాకు అడుగడుగునా జననీరాజనాలు

-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ములకలపల్లి

తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టి అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే నియోజకవర్గంలో నన్ను గెలిపిస్తాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని సీతాయిగూడెం, సూరంపాలెం, నల్లముడి, గండిప్రోలు, కొమ్మగూడెం, కమలాపురం, మామిళ్లగూడెం, గుట్టగూడెం, చాపరాలపల్లి, రామచంద్రాపురం, మాధరం, పూసుగూడెం, సీతారాంపురం, ములకలపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఇడ్బీటీపీ సున్నం నాగమణి, వగ్గిల పూజ, భూక్యా ప్రసాద్‌లతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తొలుత ఎన్నికల ప్రచారానికి వచ్చిన మెచ్చాకు మహిళలు పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ ఓ పక్క వర్షం పడుతున్నా లెక్కచేయకుండా ప్రచారాన్ని సాగిస్తూ ప్రజలకు ప్రభుత్వ పథకాలతో పాటు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ అభ్యర్థించారు. ప్రచారంలో ప్రతి గ్రామంలో మహిళలు ఉత్సాహంగా జెండలమ్మ పాటకు స్టెప్పులు వేశారు. అది చూసిన ఎమ్మెల్యే మెచ్చా తాను కూడా ప్రచారంలో స్టెప్పులేస్తూ ముందుకు సాగారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాగమణి, భూక్య ప్రసాద్, సర్పంచ్‌లు టైటి రాజేష్, వారే నాగరాజు, గొల్ల పెంటయ్య, గద్దం భవానీ, కుండా నాగమణి, సున్నం సుశీల, మండల అధ్యక్షుడు మోదంపూరి అప్పారావు పాల్గొన్నారు.

ఫాసిస్ట్ బీజేపీ-నిరంకుశ బీఆర్ఎస్‌లను ఓడించండి

- సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును గెలిపించండి

- కెచ్చెల రంగారెడ్డి

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

ఫాసిస్ట్ బీజేపీ-నిరంకుశ బిఆర్ఎస్‌లను ఓడించి, సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును గెలిపించాలని సీపీఐ (ఎం-ఎల్)ప్రజా పంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో ఎన్నికల జనరల్ బాడీ సమావేశం గట్టుమళ్ళ గ్రామంలో ప్రజాఫంథా పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఆజాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ-పాసిస్టు ప్రభుత్వం, రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో నిరంకుశ, నిర్బంధ పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని అన్నారు. సామాన్య ప్రజల పైన పెనుభారం మోపి, బడా పారిశ్రామిక వేత్తలకు, బ్యాంకు ఎగవేత దొంగలకు, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు లక్షల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచిపెట్టారని అన్నారు. అన్ని సరుకుల ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజల బతుకులు రోడ్డున పడేసి, కొత్త ఉద్యోగాలు ఇవ్వక పోగా, ఉన్న ఉద్యోగాలకు కూడా గ్యారంటీ లేకుండా చేశారని, రైతుల పట్ల వివక్ష చూపుతూ, రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతుల భూములను కార్పొరేట్ కంపెనీల కు అప్పగించాలని చూస్తున్నారని అన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములన్నీటికి పట్టాలు ఇవ్వలేదని, స్వల్పంగా ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. దళితులు, బిసిలు, వలస ఆదివాసీలకు పోడు పట్టాలు ఇవ్వమని నిరాకరించుటం దుర్మార్గమని అన్నారు. నియోజకవర్గంలోని స్థానిక నీటి వనరుల ద్వారా రైతులకు సాగునీరు అందించలేక పోయారని, యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించలేక పోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాఫంథా పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, జాటోత్ కృష్ణ, నిమ్మల రాంబాబు, పాల్వంచ, లక్ష్మీ దేవిపల్లి, జూలూరుపాడు మండలాల కార్యదర్శులు పూణెం రమేశ్, రాంచందర్, ధర్మా, ప్రజాసంఘాల నాయకులు నీలం భాస్కర్, బాడిస పాపారావు, తాటి నాగరాజు, వగ్గేల పద్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ యగ్గడి శ్రీరామ్

నవతెలంగాణ-పినపాక



ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ యగ్గడి శ్రీరామ్ కోరారు. గురువారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల కు ఒకసారి ఎన్నికలు వస్తాయని, రాజ్యాంగం నుంచి వచ్చిన ఓటు హక్కు చాలా శక్తి వంతమైనదన్నారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరిగే పోలింగ్ కనీసం 90 శాతం నుండి 100 శాతం ఓట్లు పోలింగ్ పరిస్థితి కనిపించాలని అన్నారు. సాధారణంగా సగటున ఎన్నికలు పోలింగ్ 70శాతం మధ్యలోనే ఉంటుందని సుమారు 30శాతం ఓటింగ్ దూరంగా ఉంటున్నారన్నారు. ముఖ్యంగా చదువుకున్న వారిలో ఎక్కువ శాతం ఈ హక్కు వినియోగించడం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారని, విద్యావంతులు ఓటింగ్ లో పాల్గొనక పోవడం వల్ల సమర్థులైన అభ్యర్థులు విజయం సాధించలేకపోతున్నారన్నారు. సాధారణంగా మేధావులు, విద్యావంతులు, ఎలాంటి ప్రలోభాలలో కాకుండా ఓటు వేసే పరిస్థితి ఉంటుందని కాబట్టి ఎన్నికల్లో విద్యావంతులు, మేధావులు ,తమ ఓటు వేయడమే కాకుండా నిరక్షరాశులు, నిరుపేదలకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఓటింగ్ శాతం పెరగాలని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని తెలిపారు.

ప్రజా పోరాటాలలో ఛాంపియన్ గా నిలిచే సీపీఐ(ఎం)ను గెలిపించాలి

నవతెలంగాణ-గార్ల



అనునిత్యం పేదలు, కార్మికులు, కర్షకులకు అండగా ఉంటూ నిరంతరం పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థిగా ఉన్న దుగ్గి కృష్ణను అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ కోరారు. ఇల్లందు నియోజఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలని సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రం లో గురువారం కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నతనం నుండే ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న దుగ్గి కృష్ణ పోడు సాగు దారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని పార్టీ ఆధ్వర్యంలో జరిపిన పోరాటం లో 2 సంవత్సరాలు జైలు జీవితం గడిపారని అన్నారు. పదవుల కోసం పార్టీలు మారే నాయకుల కు ఓట్లు వేయ వద్దని, ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పిస్తున్న పాలక పార్టీల హమిలను ప్రజలను నమ్మ వద్దని ప్రజల హక్కుల కోసం నిరంతరం పని చేసే దుగ్గి కృష్ణ ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు భాగం లోకేశ్వరావు, ఆర్.శ్రీను, జి.వీరభద్రం,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతోనే ఉంటా..వారిని కాపాడుకుంటా



- కేసీఆర్‌ను కచ్చితంగా ప్రతిపక్షంలో కూర్చోపెడతాం
- కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

పాలేరు ప్రజలతోనే ఉంటా, ఎల్లప్పుడూ వారిని కాపాడుకుంటూనే ఉంటానని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బారుగూడెం, సీతారామపురం, కొండాపురం, తల్లంపాడు, ఏదులాపురం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే దొర ఫామ్ హౌస్ నుంచి బయటికి వస్తాడని కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఎన్నికలు అయిపోయిన తరువాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సామాన్య ప్రజానీకం కష్టాలలో ఏనాడూ పాలుపంచుకోలేదని ఆరోపించారు. ఎన్నికలపుడు మాత్రమే ఇంద్రలోకం, చంద్రలోకం చూపించి మాయమాటలు చెబుతూ ప్రజలను వంచనకు గురి చేస్తాడని వివరించారు. బీఆర్ఎస్ అధినేత మాయమాటలకు మోసపోతే మళ్లీ మనం గోస పడతామన్నారు. ఒక వ్యక్తి కన్నీరు పెడుతున్నాడని ఆలోచిస్తే రాబోయే ఐదేళ్లమనం ఆ కన్నీళ్లు భరించాల్సి వస్తుందన్నారు. ప్రజలు నా వెంట ఉన్నారనే ధైర్యంతోనే కేసీఆర్‌ను ఎండగడుతున్నట్లు వివరించారు. రేపు అసెంబ్లీలో తప్పకుండా అధికార పక్షంలో తాను, ప్రతిపక్షంలో కేసీఆర్ ఉంటాడని వివరించారు. ఇప్పటి వరకు కేసీఆర్ ప్రజల సొమ్ము దోచుకొని దాచుకు న్నాడని, ఆ సొమ్ముతో తనను ఓడించడానికి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రాంరెడ్డి చరణ్‌రెడ్డి, జిల్లా నాయకురాలు స్వర్ణకుమారి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేశ్, సర్పంచులు పొండయ్య, శివశంకర్ రెడ్డి, నాయకులు నాగండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



భట్టి విక్రమార్క, కమల్‌రాజ్‌లను ఓడించండి

- పాలడుగు భాస్కర్‌ను గెలిపించండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-బోనకల్

ప్రజా, రైతు సమస్యలు సాగునీటి సమస్యల గురించి పట్టించుకోని అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మెన్ లింగాల కమల్ రాజుని, మూడుసార్లు ప్రజలు ఎమ్మెల్యేగా పటం కట్టిన మల్లు భట్టి విక్రమార్కను ఈ ఎన్నికలలో ఓడించి కార్మిక సంఘం, ప్రజానాయకుడు, అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు వారసుడుగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్‌ను గెలిపిం చాలని మధిర నియోజకవర్గ ఓటర్లను సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కోరారు. మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం జొన్నలగడ్డ సునీత అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగాల కమల్ రాజు, మల్లు భట్టి విక్రమార్క డబ్బు సంచులతో ప్రచారం చేసుకుంటుండగా సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాత్రం ప్రజాబలంతో ప్రచారం చేస్తున్నారన్నారు. డబ్బు సంచులతో వచ్చేవారు ఎన్నికలలో గెలిచిన తర్వాత ఆ డబ్బు సంపాదన కోసమే ఆ పదమని వినియోగించుకుంటారని, కాని పాలడుగు భాస్కర్ విజయం సాధిస్తే ప్రజాబలంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఆ పదవిని వినియోగిస్తారన్నారు. ప్రజల కోసం పనిచేసే అభ్యర్థి కావాలా? డబ్బు సంపాదన కోసం పోటీ చేస్తున్న అభ్యర్థులు కావాలా? ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, నాయకులు గుగులోతు శారద, కిలారు సురేష్, దొప్ప కొరివి వీరభద్రం, పిల్లలమర్రి వెంకట అప్పారావు, ఏడు నూతల లక్ష్మణరావు, కూచిపూడి మురళీకృష్ణ, నోముల పుల్లయ్య, చిట్టిమోదు నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, గూగులోతు పంతు, నిమ్మల రామారావు, గుగులోతు నరేష్, మర్రి తిరుపతిరావు, కొమ్మినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే వారిని ఎన్నుకోండి

- పూటకోపార్టీ మారే వాళ్ల మాటలు నమ్మొద్దు..
- ప్రజలు ఆలోచించి ఓటేయండి
- సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-తిరుమలాయపాలెం

పాలేరు నియోజకవర్గంలో డబ్బు రాజకీయాలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని, బూర్జువాపార్టీలకు చెందిన అభ్యర్థులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కందాళ ఉపేందర్‌రెడ్డిలు వందల కోట్లతో పాలేరు ప్రజలను సంతలో సరుకులు లాగా కొనేందుకు గ్రామాలలో తిరుగుతున్నారని సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలో గురువారం తమ్మినేని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు రాజకీయాలు శాశ్వతం కాదన్నారు. డబ్బులు పంచే నాయకులు సొంత ప్రయోజనం కోసం పూటకో పార్టీ మారుతూ ఎన్నికల సమయంలో డబ్బులు పెట్టి ప్రజలను సంతలో సరుకు లాగా కొనేందుకు వస్తారన్నారు. ప్రజల విజ్ఞతతో ఆలోచించి నిరంతరం ప్రజా సమస్యల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసే సీపీఐ(ఎం) అభ్యర్థుల్ని గెలిపించాలని ఆయన కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పాలేరు ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ....పాలేరులో సిపిఎం అభ్యర్థికి అడుగడుగునా ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగిరేకుల నరసయ్య, వేగినాటి వెంకట్రావు, కొత్తపల్లి వెంకన్న, పప్పుల ప్రసాద్, రేపాకుల వెంకన్న, నాగటి సురేష్, వశపంగు వీరన్న, పుల్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, పల్లి రమేష్, పద్మనాభుల సుధాకర్, దొండేటి నిర్మల్ రావు, పప్పుల ఉపేందర్, రమణ బోయిన రవి, పప్పుల చిన్న ఉపేందర్, పాల్గొన్నారు.

ఖమ్మం విచ్చేసిన మాజీ సీఎం మాణిక్ సర్కార్

స్వాగతం పలికిన పోతినేని, నున్నా, యర్రా శ్రీకాంత్



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఖమ్మం విచ్చేసిన త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ కు పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బండారు రమేష్, యం.ఎ.జబ్బార్, నవీన్ రెడ్డి, డి.తిరుపతి రావు, రమ్య జిల్లా నాయకులు, భుక్యా శ్రీనివాసరావు, ఉపేందర్, సైదులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటేయండి



- తుది శ్వాస వరకు ప్రజాసేవకే నా జీవితం అంకితం
- బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్వరరావు
- వనమా గెలుపును ఎవరూ ఆపలేరు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ

నవతెలంగాణ-పాల్వంచ

కంటిముందు అభివృద్ధి చూసి ఓటు వేయాలని, తుది శ్వాస వరకూ ప్రజాసేవకే నా జీవితం అంకితం చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్వరరావు అన్నారు. పాల్వంచ గాంధీ



నగర్, శ్రీ నగర్, చాకలి బజార్, సబ్ స్టేషన్ ఏరియా, టీచర్స్ కాలనీ, ఒడ్డు గూడెం, గట్టాయి గూడెం, గొల్లగూడెం నందు వనమా వెంకటేశ్వరరావు గెలుపుకు వనమాతో పాటు కలిసి ఎడవల్లి విస్తృతంగా ప్రచారం చేశారు. వనమా గెలుపును ఎవరూ ఆపలేరు. ప్రతి గ్రామంలో పట్టణంలో రోడ్లు వేసిన ఘనత, తాగునీరు ఇచ్చిన ఘనత కేవలం వనమా వెంకటేశ్వరరావుకు మాత్రమే దక్కుతుంది. ఇంకా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే అందరూ కూడా 30వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ రాజకీయాల్లో మాట నిలబడేవారు అరుదుగా ఉంటారు. జనం కోసం పనిచేసే నేతలు తక్కువగా ఉంటారు. కొత్తగూడెం దశ, దిశమార్చిన ఘనత వనమా వెంకటేశ్వరరావుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం సిట్టింగ్‌గా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గత నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారు. రూ.3 వేల కోట్ల నిధులతో రహదారులు, డ్రైన్లు, చెక్‌డ్యాంలు, బ్రిడ్జిలు, సెంట్రల్ లైటింగ్, మున్సిపాలిటీల్లో డివైడర్లు, కొత్త గ్రామపంచాయతీలకు భవనాలతో పాటు మున్సిపల్ పరిధిలో పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు 15000 మందికి పంపిణీ చేశారన్నారు. ముర్రేడు వాగు రిటైనింగ్‌వాల్‌కు రూ.36 కోట్ల నిధులను కూడా మంజూరు చేయించారు. పాల్వంచ ఆసుపత్రిని 50 నుండి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా చేశారని గుర్తుచేశారు.

పునర్విభజన తర్వాత జరిగిన అభివృద్ధి అంతా ఇంతా కాదన్నారు. కొత్త కలెక్టరేట్ నిర్మాణం, కనీవినీ ఎరుగని రీతిలో మెడికల్ కాలేజీ మంజూరు కావడంతో పాటు రెండవ సంవత్సరం కూడా విద్యాసంవత్సరం కోర్సులు నడుస్తున్నా యన్నారు. దీంతో పాటు కొత్తగూడెం ఏరియా ఆసుపత్రి జిల్లా ఆసుపత్రిగా మార్పు జరిగింది. అదే కాకుండా నర్సింగ్ కాలేజీ మంజూరు కావడంతో కాలేజీ తరగతులు కూడా నడుస్తున్నాయి. దీనికి అనుగుణంగా రామవరంలో మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వంద పడకలను ఏర్పాటు చేశారన్నారు. పాల్వంచలో కూడా ఆసుపత్రి 50 పడకలను నుండి వంద పడకలు చేశారు. డయాలిసిస్ కేంద్రాన్ని కూడా కొత్తగూడెంలో ఏర్పాటు చేశారు. రైతు వేదికలు, పల్లెప్రకృతి వనాలు, కొత్త జీపీ భవనాలు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పంట కళ్లాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కొత్త మండలాలకు కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. పోడు రైతులకు 55 వేల మందికి పోడుపట్టాలు ఇవ్వడం జరిగింది. ధరణి సేవలు అందుబాటులోకి తీసుకు రావడం వల్ల భూసమస్యలు చిక్కులు లేకుండా పోయాయి. ప్రజలకు జవాబుదారితనం పెరిగింది. ఎలాంటి పైరవీలు లేకుండా ధరణిలో స్లాట్ బుక్ చేసుకుంటే వెంటనే పట్టా చేతికి వచ్చే వెసులుబాటు కల్పించారు. గ్రామపంచాయతీల స్వరూపం మారబడింది. తండాలను పంచాయతీలుగా మార్చి ప్రతీ పంచాయతీకి కొత్త కార్యదర్శులను నియమించి పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయించారు. కేసీఆర్ పథకాలతో లబ్ధి పొందిన వారు మరోసారి తనకు పట్టం కడతారని, తమది చేతల ప్రభుత్వం అనీ, మాటలతో మాయ చేయడం తమకు చేతకాదంటున్నారు.

డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది

- మల్లు భట్టి విక్రమార్క సీఎంగా ప్రమాణం స్వీకారం చేస్తారు
- విలేకరుల సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి లోకేష్ యాదవ్

నవతెలంగాణ-ముదిగొండ

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ సీట్లతో గెలిచి డిసెంబర్ 9న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి లోకేష్ యాదవ్ స్పష్టం చేశారు. ముదిగొండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుల్లెట్ బాబు నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధిర నియోజకవర్గంతోపాటు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో భారీ సీట్లుతో ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. డిసెంబర్ 9న మధిర సిఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చెయ్యబోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ మార్పుని కోరుతున్నారన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ బిబ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, ఉపాధ్యక్షులు తాటికొండ రమేష్, జోన్ ఇన్చార్జులు పిల్లుట్ల రాఘవ, మల్లెల అజయ్, ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్‌రెడ్డి, కమలాపురం ఎంపిటిసి సభ్యులు దేవరపల్లి ఆదినారాయణరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు, నాయకులు మట్టా బాబురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పదిమంది అభ్యర్థులను బీసీలు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ఖమ్మం : జిల్లాలోని పదిమంది అభ్యర్థులను బీసీలు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనికాంగ్రెస్ పార్టీ ఖమ్మం సమన్వయకర్త, టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలోని తుమ్మల క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదిమంది అభ్యర్థులను 60 శాతం ఉన్న బీసీలతో పాటుగా యాదవ కురుమలు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలను, యాదవ కురుమలను భాగస్వాములు అయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీ చూసుకుంటుందని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో యాదవ్ గొర్రెల మేకల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లి బాబు, యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాసరావు యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ లోగిడి వెంకన్న యాదవ్, నాయకులు దుబాకుల వెంకటేశ్వరావుయాదవ్, చేతుల నాగేశ్వరరావు యాదవ్, పల్లెబోయిన చంద్ర యాదవ్, సత్తి వెంకన్న యాదవ్, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీతో పాటు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి

- సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ శంకర్

నవతెలంగాణ-ఖమ్మం

టెక్నాలజీకి తగ్గట్టుగానే సైబర్ నేరాలు సైతం పెరుగుతున్నాయని, ఈ తరహా నేరాల్లో మనుషులు కనిపించరని, వారి గొంతూ వినిపించదని, కానీ నేరాలు జరిగిపోతుంటాయని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ శంకర్ అన్నారు. గురువారం ఖమ్మంలోని ప్రభుత్వ ఐటిఐ కాలేజ్, మ్యాక్స్ ఫార్మసీ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించేందుకు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏసీపీ మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ళు బ్యాంక్ ఖాతాల్లోని డబ్బులు దోచుకోవడమే కాకుండా ఫోన్లలోని రహస్య సమాచారాన్ని సైతం తస్కరిస్తారని తెలిపారు. కేవలం



అవగాహనలేమి కారణంగా వ్యక్తిగత గోప్యత, భద్రత కోల్పోతున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్‌లో మాట్లాడి ఏదైనా స్కీమ్ గురించి చెబితే అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్‌నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని, నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే వెంటనే సైబర్‌క్రైమ్ టోల్‌ప్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా యాప్ మోసాలు, ఆన్‌లైన్ జాబ్ మోసాలు, కస్టమర్ కేర్ మోసాలు, క్రెడిట్ అండ్ డెబిట్ కార్డ్ మోసాలు, ఆధార్ ప్రామాణీకరణ మోసాలు , ఒలెక్స్ మోసాలు, డయల్ 1930 ఎన్సిఆర్పీ పోర్టల్ గురించి 24 గంటల్లో ఫిర్యాదు చేయడం గురించి వారికి సైబర్ క్రైమ్ సిఐ నరసింహారావు అవగాహన కల్పించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోని రావినూతల, జానకిపురం గ్రామాల మధ్య బుధవారం రాత్రి ట్రాక్టర్, టాటా ఏసీ ఢీకొన్న ప్రమాదంలో టాటా ఏసీ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముష్టికుంట గ్రామానికి చెందిన బంధం రామచంద్రయ్య (42) టాటా ఏసీలో పత్తిని తీసుకొని మధిర వ్యవసాయ మార్కెట్‌కు వెళ్లాడు. మధిర వ్యవసాయ మార్కెట్లో పత్తిని దించి తిరిగి ముష్టికుంట్ల బయలుదేరాడు. చింతకాని మండలం కాచారంకు చెందిన ట్రాక్టర్ బోనకల్ వస్తుంది. జానకిపురం రావినూతల గ్రామాల మధ్య ముందుగా వెళుతున్న ట్రాక్టర్‌ను అతివేగంగా టాటా ఏసీ వచ్చి ఢీ కొట్టింది. దీంతో అదుపుతప్పి ఆ వెంటనే రోడ్డు పక్కనే గల మర్రిచెట్టును ఢీ కొట్టింది. దీంతో టాటా ఏసీ డ్రైవర్ బంధం రామచంద్రయ్య తీవ్రంగా గాయపడ్డాడు. 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. అతివేగం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రేషన్ డీలర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనవద్దు

తహసీల్దార్ పున్నం చందర్

నవతెలంగాణ-బోనకల్



రేషన్ డీలర్లు ఎవరు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆదేశించారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రచారం చేయటంగాని, ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొనడంగాని రేషన్ డీలర్లు ఎవరూ చేయకూడదన్నారు. గ్రామాల నుంచి ఎవరైనా ఫిర్యాదులు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిర్ధవర్ గూగులోత్ లక్ష్మణ్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల విధులను వివరంగా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ బల్లా శ్రావణ్ కుమార్, మండల పరిధిలోగల వివిధ గ్రామాల రేషన్ డీలర్లు, షాడో రేషన్ డీలర్లు భుక్య సైదా నాయక్, తన్నీరు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం 51, 52వ డివిజన్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ ఎస్ ప్రభుత్వపాలనను తూర్పారపట్టారు. 6 గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాజీవితాలు మెరుగు పడుతాయని , అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, నాయకులు భూక్యా రాంబాబు నాయక్, భూక్యా శ్రీనివాస్ నాయక్, బట్టు రాజేందర్ నాయక్, తాళ్లూరి సృజన్ కుమార్, బాసాటి హనుమంతరావు, హేమంత్, విక్రమ్, పవన్ కుమార్, దొడ్డ శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మధిర

ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు వరుసగా షాక్ ఇస్తున్నారు. గురువారం ఉదయం మధిర మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు బాధా శ్రీనివాసరెడ్డితో పాటుగా ఆ పార్టీకి చెందిన 15 కుటుంబాలు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

నగదు పంపిణీ అరికట్టాలి

ఆమ్‌ఆద్మీ పార్టీ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమోతు తిరుమలరావు

నవతెలంగాణ-ఖమ్మం

ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు నగదు పంపిణీ అరికట్టాలని ఆమ్‌ఆద్మీపార్టీ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి, ఆఫ్ కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఖమ్మంతో పాటు జిల్లా అంతటా డబ్బు పంపిణీ ప్రక్రియ మొదలైందని, అభ్యర్థులు, వారి బంధువులు, కార్యకర్తలు, వ్యాపార సంస్థలు నగదు లావాదేవీలపై నిఘా ఉంచాలని కోరారు. డబ్బుల పంపిణీ లో పట్టుబడిన నాయకులపై తీవ్రమైన కేసులు నమోదు చేయాలని కోరారు. బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు సీ విజిల్ యాప్‌ను ఉపయోగించి డబ్బు పంపిణీ సమాచారం అందించాలని కోరారు.



యూబీఐ ఆధ్వర్యంలో పాఠశాలలో మరుగుదొడ్డి నిర్మాణం

నవతెలంగాణ-చింతకాని

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం రీజనల్ ఆఫీసు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా తిమ్మినేనిపాలెం, ప్రభుత్వ పాఠాశాలలో బాలికల కోసం మరుగు దొడ్డిని నిర్మించారు. గురువారం ఆ బ్యాంకు ఖమ్మం రీజనల్ మేనేజర్ హన్మంతరెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ టీవీఎస్. కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి, బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ వాహనం తనఖీ

నవనవతెలంగాణ-పెనుబల్లి



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాహనాన్ని పెనుబల్లిలో గురువారం పోలీసులు తనిఖీ చేశారు. కొత్తగూడెం ఎన్నికల ప్రచారంలో పాల్గొని వస్తున్న క్రమంలో భాగంగా సోదాలు నిర్వహించామని పోలీసులు పేర్కొన్నారు. సోదాలలో ఎటువంటి నగదు లభించలేదు. పవన్ కళ్యాణ్ వాహనాన్ని తనిఖీ చేస్తున్నారని సమాచారం అందుకున్న మండల ప్రజలు సంఘటన స్థలానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ప్రజలను చూసిన పవన్ అభివాదం చేసి అక్కడ నుండి విజయవాడ వైపు తరలి వెళ్లారు.

ఆస్తి తగాదాలో అన్న వదినలపై దాడి చేసిన తమ్ముడు

నవతెలంగాణ-వైరా

మండలంలోని విప్పలమడక గ్రామంలో ఆస్తి తగాదాలో వాకదాని బాబురావు, అతని భార్య నాగమణిపై బాబురావు తమ్ముడు శ్రీనివాసరావు కర్రతో దాడి చేసి గాయ పరిచాడు. తండ్రి పేరుతో ఉన్న ఇంటి విషయమై కొంత కాలంగా వివాదం నెలకొన్నది. గురువారం ఉదయం శ్రీనివాసరావుకు నాగమణికి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ విషయాన్ని నాగమణి వైరా వెళుతున్న భర్త బాబురావుకు ఫోన్ చేయగా తిరిగి ఇంటికి వచ్చిన బాబురావుపై శ్రీనివాసరావు కర్రతో దాడి చేసి గాయపర్చినట్లు వైరా పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.